సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 14 ఏప్రిల్ 2024 | పేజీలు 11

పచ్చి అబద్ధాలతో జనాన్ని మోసం చేశావ్.. ఫలితం అనుభవిస్తావ్

వైసిపి ప్రభుత్వానికి
# రోజులు దగ్గరపడ్డాయి

## మీ ప్రభుత్వం కూలడానికి సిద్ధంగా ఉంది

మీ శిలాఫలకాలు కూలుతున్నాయి.. మీ ప్రభుత్వమూ కూలుతుంది

వెంకటాంపల్లి రిజర్వాయర్ ఏమైంది? ప్రకాష్ రెడ్డి

ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రాజెక్టులు నిర్మిస్తామంటూ వైసీపీ ప్రభుత్వంలో వేసిన శిలాఫలకాలు కూలిపోతున్నాయని.. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం కూడా కూలిపోతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె చెన్నేకొత్తపల్లి మండలం, వెంకటాంపల్లి, ఒంటి కొండ, చిన్న మొగలై పల్లి, పెద్ద మొగలై పల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాలకు వచ్చిన సునీతమ్మకు పార్టీ నాయకులు, కార్యకర్తలు

మిగతా 3లో



మళ్లీ జగన్ వస్తే రాష్ట్రం అధోగతి పాలే

వైసీపీని చిత్తు చిత్తుగా
# ఓడించండి..

ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలను నిండా ముంచిన జగన్

- తల్లి, చెల్లిని రోడ్డుపైకి తీసుకొచ్చిన ఘనుడు జగన్
- సొంత బాబాయ్‌ని హత్య చేసిన నిందితులను కాపాడుతున్న జగన్

- కదిరి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- 20 ఏళ్లుగా మీకోసమే బతుకుతున్న కందికుంటను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- కదిరి ప్రజలు సభ్యత, సంస్కారానికి మారుపేరు
- స్వర్ణాంధ్ర సాకార యాత్రలో ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ

బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు, నాయకులు

గత ఎన్నికల సమయంలో ఒక్క ఛాన్స్ పేరుతో జగన్మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చాడని, ఆపై అన్ని వర్గాలను నిండా ముంచేశారని, రానున్న ఎన్నికలలో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాలని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు.

04 పేజీలో

అంధకారంలో
# మెడికల్ కళాశాల



## శుక్రవారం మధ్యాహ్నం నుంచి విద్యుత్ లేక తీవ్ర అవస్థలు

కేబుల్ వైర్ తెగిపోయి నిలిచిపోయిన విద్యుత్

గతంలో హెచ్చరించినా పట్టించుకోని అధికారులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు నిర్లక్ష్యం అనే జబ్బు పట్టుకుంది. గత శుక్రవారం నుంచి విద్యుత్ సరఫరా లేక తీవ్ర అవస్థలు పడుతున్న వైనం ఆలస్యంగా వెలుగు చూసింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేబుల్ వైర్ తెగిపోయి విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో రెండు రోజులుగా విద్యుత్ లేక పడరాని పాట్లు పడుతున్నారు. ఈ అంశానికి సంబంధించి అక్కడి సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి కేబుల్ పరిస్థితి దయనీయంగా ఉందని హెచ్చరించారు. నిర్లక్ష్యం నీడన అధికారులు వాటిని పట్టించుకోకపోవడంతో గత రెండు రోజులుగా విద్యుత్ సరఫరా లేక ప్రభుత్వం మెడికల్ కళాశాల బోసిపోయింది. దీనికి సంబంధించి అక్కడి సిబ్బంది కేబుల్ వైర్ పూర్తిగా ధ్వంసం అయిందని మార్చుకుంటే పరిస్థితి పునరావృతం అవుతుందని హెచ్చరించారు. ఎంత చెప్పినా ఉన్నతాధికారులు దాని గురించి పట్టించుకోక పోవడంతో నేడు ఈ పరిస్థితి నెలకొంది. అధికారులను హెచ్చరించిన వారు కనీస చర్యలు కూడా తీసుకోకపోవడంపై

03



ఎన్నికల హామీలు
# ఏమయ్యాయి

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ విస్మరించారా?

- ఎన్నికల హామీలు నెరవేర్చడంలో అనంత నిర్లక్ష్యం
- నడిమివంక ప్రొటెక్షన్ వాల్ ఏమైంది ఎమ్మెల్యే గారు?
- చిన్న చిన్న సమస్యలు కూడా తీర్చలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉంది
- ఎన్నికల ప్రచారంలో దగ్గుపాటి ప్రసాద్ ఘాటు వ్యాఖ్యలు
- 42వ డివిజన్‌లో అంబికాతో కలసి దగ్గుపాటి విస్తృతంగా ప్రచారం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని నడిమివంక ప్రొటెక్షన్ వాల్ ఏమైందని ఎమ్మెల్యే అనంత వెంకట్రామి రెడ్డిని టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 42వ డివిజన్ లో వార్డు ఇంచర్జ్, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని ఆధ్వర్యంలో విస్తృతంగా పర్యటించారు. పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణతో కలసి ఆయన డివిజన్ లోకి రాగానే టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. బాణాసంచా కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం దగ్గుపాటి, అంబికా ఇద్దరూ ఇంటింటికీ వెళ్తూ ప్రచారం నిర్వహించారు. స్థానికులు కాలనీల్లో ఉన్న సమస్యలను దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి తీసుకొచ్చారు. డ్రైనేజీ, వీధి లైట్లతో పాటు వరదల సమయంలో నడిమివంక నుంచి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి సర్వం కోల్పోయామన్నారు. అప్పట్లో ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని చెప్పినా ఎక్కడా అమలు

మిగతా 4లో

చంద్రబాబువి
# మోసపు హామీలు



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తీరు ఏరు దాటే వరకు ఓడ మల్లన్న.. ఏరు దాటాక బోడి మల్లన్న అనే చందంగా ఉంటుందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎద్దేవా చేశారు.

- ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకం చంద్రబాబు
- 2014లో ఇచ్చిన హామీలు అమలు చేశారా?
- డ్వాక్రా, రైతు రుణాల మాఫీ ఎందుకు చేయలేదు?
- కూటమిలో ఒక్కొక్కరిది ఒక్కో మాట
- నోటుకు సీట్లు అమ్ముకున్న చంద్రబాబు, లోకేష్
- టీడీపీ నేతలే బహిరంగంగా ఈ విషయం చెబుతున్నారు
- రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అఖండవిజయం ఖాయం
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం..ఒక వేళ అధికారంలోకి వస్తే వాగ్దానాలను విస్మరించడం బాబు నైజమని అన్నారు. నగరంలోని 14వ డివిజన్‌లో 'ఇంటింటికీ వైసీపీ' నిర్వహించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అనంతపురం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రతి ఇంటికి వెళ్లి అందజేశారు.

మిగతా 2లో

గట్టి నిఘా వేసి
# చర్యలు చేపట్టండి

జిల్లాలో అక్రమ మద్యం ఛాయలు కూడా ఉండరాదు...

జిల్లాలోని సెబ్ అధికారులతో ఎస్పీ ప్రత్యేక సమావేశం... సమీక్ష... దిశానిర్దేశం

ఇతర రాష్ట్రాల మద్యం జిల్లా సరిహద్దుల్లోకి కూడా రాకూడదు




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలో అక్రమ మద్యం ఛాయలు కూడా ఉండకుండా గట్టి నిఘా వేసి చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశించారు. శనివారం ఆయన స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని సెబ్ విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఆరంభం నుండీ జిల్లాలో సెబ్ విభాగం అధికారులు, బృందాలు జరిపిన దాడులు, నమోదైన కేసులు, నిందితుల అరెస్టులు, బౌండోవర్లు, ఎన్.డి.పి.ఎల్, డి.పి.ఎల్ సీజర్స్ మరియు నాటుసారా స్వాధీనంలపై ఎస్పీ సమీక్ష చేశారు. ఎన్నికలు ఫ్రీ, ఫెయిర్ గా జరగాలంటే అక్రమ మద్యం కట్టడి కీలకమన్నారు. ఇతర రాష్ట్రాల మద్యం జిల్లా సరిహద్దుల్లోకి

మిగతా 2లో

## దొంగతనం జరిగిన 5 రోజుల్లోనే కేసు ఛేదించిన పోలీసులు

### ముగ్గురు అరెస్టు... రూ. 5.61 లక్షల నగదు, 3 సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో మీడియాకు వివరాలను శింగనమల సి.ఐ శ్రీధర్ వెల్లడించారు. శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ లోని ఓ ఇంట్లో ఈనెల 8 తేదీ రాత్రి పొద్దుపోయాక దొంగతనం జరిగింది. ఈ కేసును ఛేదించి ఇందులో నిందితులైన శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన సయ్యద్ ఇషాక్, నాగార్జున, లక్కీ, జింకా సాయి తరుణ్ లను శింగనమల పోలీసులు అరెస్టు చేశారు.

## ఇంటింటికి ప్రచారం ముమ్మరం చేసిన గుంతకల్లు కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం 13వ వార్డు నందు జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించి రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి ని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈసారి గనక చంద్రబాబు ముఖ్యమంత్రి కాకుంటే రాష్ట్ర భవిష్యత్తు నాశనం అవుతుందని తప్పకుండా ప్రజలందరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎన్‌డిఎ కూటమి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ ముఖ్యనాయకులు, నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాత హడగాలి గేట్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గ జిల్లా మూలకాలమూర్ తాలూకా ఊర్తల్ గ్రామానికి చెందిన రుద్రేశ్ తండ్రి చిత్తయ్య అనే వ్యక్తి మృతి చెందారు. ఈ వ్యక్తికి భార్య మరియు ఒక కూతురు, ఒక అబ్బాయి ఉన్నారని వివరాలు తెలిసింది. మరో బైకు రాయదుర్గం కి చెందిందని తెలిసింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భూ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం ప్రభుత్వాసుపత్రి దగ్గర గల శ్రీ భూ వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు శ్రీ క్రోధి నామ సంవత్సర మొదటి శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు లింగం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే గంగపూజ. పుష్ప అభిషేకం. పంచామృత అభిషేకం. తదితర పూజలు నిర్వహించి గోవింద నామాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ గోపురం నిర్మాణం కొరకు దాదాపు పదిలక్షల రూపాయల వరకు ఆలయ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారిని వందలాది మంది దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## మన ఓటు - మన హక్కు..

### ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోండి

#### జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ సభ్యుడు చల్లా కిషోర్ చౌదరి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పటిదాకా ఓటరు గా నమోదు చేసుకొన్నవారు, ఇటీవలే కొత్తగా ఓటరుగా నమోదు చేసుకొన్నవారు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. మార్చి కి 18ఏళ్ళు నిండిన వారందరు చివరి సారిగా ఓటరు గా నమోదు చేసుకొనే అవకాశం ఈ నెల అనగా ఏప్రిల్ 15వ తేదీ దాక ఆన్ లైన్ లో, లేదా సెల్ ఫోన్ లో నైనా చాలా సులభంగా నమోదు చేసుకొనే అవకాశం భారత ఎన్నికల సంఘము ఏర్పాటు చేసిందని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత, అనంతపురం జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు, చల్లా కిషోర్ చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఓటు నమోదు కార్యక్రమాన్ని ఈ అవకాశన్ని ప్రతి యువతీ యువకులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం తప్పక తమ ఓటు హక్కును నమోదుచేసుకొని ఓటును వేసే అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ సమావేశంలో జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, జెర్నలిస్టు లింగప్రసాద్, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, రోజ్లీ, బిఎస్ఎన్ఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### స్వర్ణాంధ్ర సహకార యాత్రను

## విజయవంతం చేయండి

#### శింగనమల నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ



**శింగనమల మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర సాకార యాత్ర సైకిల్ రావాలిపేరుతో నందమూరి బాలకృష్ణ చేపట్టిన యాత్రను జయప్రదం చేయాలని శింగనమల నియోజకవర్గ టిడిపి ,జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణ శ్రీ పిలుపునిచ్చారు. బాలకృష్ణ పర్యటన విజయవంతం పై శనివారం టిడిపి నాయకులు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ యాత్ర శింగనమల నియోజకవర్గం, గార్లదిన్నె మండలం, కల్లూరు గ్రామంలో 2గంటలకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం, జెనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణి, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి అలం నరసానాయుడు పాల్గొనటం జరుతుంది.అలాగే 1:30 నిముషాలు కి కల్లూరు లో ఒన్నూరు రైస్ మిల్ లో భోజన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కావున శింగనమల నియోజకవర్గం లోని ఆరు మండలాల తెలుగు దేశం పార్టీకుటుంబ సభ్యులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు,సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు,మాజీఎంపీటీసీలు,క్లస్టర్,యూనిట్, బూత్ ఇంచార్జ్ లు,గ్రామకమిటి అధ్యక్షులు,తెలుగు యువత,ఐ టీడీపీ మండల బిజెపి పార్టీ ,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరు పాల్గొనాలని ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరస నాయుడు ,గుర్రప్ప నాయుడు, పి ఎల్ ఈశ్వర్ రెడ్డి ,డేగల కృష్ణమూర్తి, మారుతి నాయుడు, చితంబరి దొర, గుత్తా ఆదినారాయణ, చిదానంద నాయుడు, విశాలాక్షి ,అమ్మల దీన్నే శాలిని ,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### చంద్రబాబువి

## మోసపు హామీలు

▸▸ మొదటి పేజీ తరువాయి

రానున్న ఎన్నికల్లో 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో రైతు, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు.. తీరా సీఎం అయ్యాక వాటిని ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు. చివరకు మేనిఫెస్టో కూడా కనిపించకుండా చేసిన ఘనుడు చంద్రబాబని దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో కూటమి కట్టిన నేతల మాటలు ఒక్కొక్కరివి ఒక్కో రకంగా ఉన్నాయని అన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్‌పై బీజేపీ భిన్నవైఖరి అవలంభిస్తోందని, దీనిపై చంద్రబాబు సమాధానం ఇవ్వాలన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలను ప్రజలు నమ్మడం లేదని తెలిపారు. రాష్ట్రంలో మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే వైసీపీ మేనిఫెస్టో విడుదల చేయనున్నామని అన్నారు. గడిచిన ఐదేళ్లలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లను చంద్రబాబు, లోకేష్ అమ్ముకున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులే బహిరంగంగా చెబుతున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, ఎవరి పాలనలో ఎంత మంచి జరిగిందో చూడాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్ రాగే పరశురాం, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల, కార్పొరేటర్లు అబూసాలెహా, చంద్రలేఖ, రాజేశ్వరి, జయలలిత, లావణ్య, సుజాత, చంద్రమోహన్, నరసింహులు, బాలాంజినేయులు, ఇషాక్, కో ఆప్షన్ అభ్యులు లక్ష్మిరెడ్డి, సుశీలమ్మ, ఉమామహేశ్వరి, రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి, బీసీ విభాగం జోనల్ ఇంచార్జ్ రమేష్ గౌడ్, సాంస్కృతిక విభాగం జోనల్ అధ్యక్షుడు రిలాక్స్ నాగరాజు, వైసీపీ నగర అధ్యక్షుడు చింత సోమశేఖర్ రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి, మహిళా విభాగం జిల్లా, నగర అధ్యక్షురాళ్లు శ్రీదేవి, కృష్ణవేణి, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ జాహ్నవి, యువజన విభాగం నగర అధ్యక్షుడు వాసగిరి నాగ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే కుల్లాయి స్వామి, జేసిఎస్ జిల్లా అధ్యక్షుడు వెన్నం శివా రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు చింతకుంట మధు, ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, మహిళా నేతలు రాదా యాదవ్, విశాల, శోభబాయి, శోభారాణి, భారతి, సుభాషిణి, సుజాత, భానుమతి, ఉష, ఉషారాణి, దేవి, ప్రమీల, సులోచన, పార్వతి, పద్మావతి, పద్మ, రాజేశ్వరి, హసీనా, వైసీపీ నేతలు కెప్టెన్ షెక్షా, ఖాజా, జావీద్, మిద్దె నగేష్, సుఖేష్, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## చినీ తోటకు నిప్పు

### రెండు లక్షల రూపాయలు నష్టం



**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల మండలం అబ్దుల్ జిల్లా అనే రైతు దాదాపు 35 ఎకరాలు 1000 చీనీ పంట చెట్లు సాగు చేస్తున్నాడు. ఎవరో గుర్తు తెలియని దుండ గులు శనివారం నిప్పు పెట్టడంతో దాదాపుగా డ్రిప్పు పైపు , పైపులు అగ్గి కి ఆహుతయ్యాయి దాదాపుగా రూ. 2 లక్షల రూపాయలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. అబ్దుల్ జిలాన్ వాళ్ళ కుటుంబ సభ్యులకు అనారోగ్యం కారణం వల్ల హైదరాబాదులో చికిత్స నిమిత్తం వెళ్లారు. చీనితోటను రమణ అనే కవులు రైతుకు కౌలుకి ఇచ్చాడు ఈ క్రమంలోనే ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు తోటకు నిప్పు పెట్టిన విషయం తెలుసుకున్న అబ్దుల్ జిలాన్ అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేశారు అనంతరం అగ్నిమాపక సిబ్బంది సింగనమల తోట దగ్గరికి వెళ్లి మంటలు అదుపు చేశారు రైతు అబ్దుల్ జిలాన్ రెండు లక్షల రూపాయలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకున్నారు.

## గట్టి నిఘా వేసి చర్యలు చేపట్టండి

▸▸ మొదటి పేజీ తరువాయి

కూడా రాకుండా గట్టి నిఘా వేయాలన్నారు. జిల్లా సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహించడంతో పాటు జిల్లాలోకి ప్రవేశించే ప్రత్యామ్నాయ మార్గాలు, అడ్డ దారులు, బండి జాడలు, కాలినడక దారులపై నిఘా వేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల మద్యం జిల్లాలోకి ప్రవేశించరాదని సూచించారు. ఈ సమావేశంలో సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, ఏఈఎస్ మంగు శ్రీరాం, స్పెషల్ బ్రాంచి సి.ఐ జాకీర్ హుస్సేన్ మరియు జిల్లాలోని సెబ్ సి.ఐ లు, డిటిఎఫ్, ఇంటెలిజెన్స్, స్పెషల్ బృందాల సెబ్ అధికారులు పాల్గొన్నారు.

### టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకుల ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి - టీడీపీ బీసీ నాయకుడు డీఎన్ మూర్తి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అమిలినేని సురేంద్ర బాబు గారికి మద్దతుగా పట్టణలోని ప్రజావేదికలో జరిగే వాల్మీకుల ఆత్మీయ సమావేశానికి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని టీడీపీ బీసీ నాయకుడు డీఎన్ మూర్తి పిలుపునిచ్చారు. ప్రతి గ్రామ వాల్మీకులను ఆహ్వానించే కార్యక్రమంలో భాగంగా కుందుర్పి మండలం వద్దేపాళ్యం, మాయదార్లపల్లి, బసాపురం గ్రామాల లో ఉన్న వాల్మీకులతో కలిసి మాట్లాడారు. ఆయా మండలాలలో ఉన్న గ్రామాలలో వాల్మీకులను కలుపుకొని ఈ నెల 15 న కళ్యాణదుర్గం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ప్రజావేదికలో జరిగే వాల్మీకులు సమావేశానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రవి, బెస్తరపల్లి రామాంజినేయులు, మాయదార్లపల్లి రంగప్ప, బసాపురం నాగరాజు, మర్రిస్వామి, ఆయా గ్రామాల వాల్మీకి సోదరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో మెడికల్ కళాశాల

▸▸ మొదటి పేజీ తరువాయి

అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కసారిగా పెద్ద శబ్దంతో కేబుల్ వైర్ తెగిపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘటనలు ఏదైనా ప్రాణ నష్టం జరిగి ఉంటే ఏమయ్యేదో అర్థం కాని పరిస్థితి అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను హెచ్చరించిన వారు పట్టించుకోకపోవడం ఏమిటో అర్థం కాని పరిస్థితి. అధికారులలో ఎందుకింత నిర్లక్ష్యం అనే అంశానికి సంబంధించి పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశానికి సంబంధించి వారిని హెచ్చరించిన వారు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో నేడు ఈ పరిస్థితి దాపురించిందని వాపోతున్నారు. మెడికల్ కళాశాలలో ఇలాంటి పరిస్థితి నిత్యం జరుగుతోందని అధికారులు పర్యవేక్షణ లేకపోవడం పర్యవేక్షణ ఉన్న చెప్పినా పట్టించుకునే వారు లేరని వాపోతున్నారు. జిల్లాకు సంబంధించిన ఉన్నతాధికారులు వీటికి సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఆంజనేయ స్వామి రథోత్సవంలో పాల్గొన్న మెట్టు విశ్వనాథ్



డి హీరేహాళ్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎస్ఆర్ కోట గ్రామంలో ఆంజనేయ స్వామి రథోత్సవ కార్యక్రమంలో మెట్టు తనయుడు మెట్టు విశ్వనాథ్ పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్టు విశ్వనాథ్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలోని రాయదుర్గం నియోజకవర్గ ప్రజల సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాళ్ల తిమ్మారెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసిన రాజగోపాల్



శెట్టూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం గోవిందయ్యదొడ్డి గ్రామంలో కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు బావమరిది రాజగోపాల్ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన దంపతులపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయండి..

### విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పెద్దన్న

కూడేరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా రాప్తాడు మండలం కళాకారుల కాలనీకి చెందిన గిరిజన దంపతులపై అగ్రకులాలకు సంబంధించిన వారు విచక్షణ రహితంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని విహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగ వీహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న విలేకరులతో మాట్లాడుతూ.. గిరిజన దంపతులపై దాడి జరిగిందని దంపతులిద్దరూ రాప్తాడు పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం జరిగిందని అయితే కేసు తూతూ మంత్రంగ నమోదు చేసి నీరు గారి పోయే విధంగ చేయడం వలన నిందితులు మరింత రెచ్చిపోయే దానికి అవకాశం ఉందని అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని తక్షణమే దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలని గిరిజన దంపతులకు పోలీసులు అండగ ఉండి భరోసా ఇవ్వాలని గిరిజన దంపతులకు నిందితుల వల్ల ప్రాణహాని ఉందని తక్షణమే ఎస్సీ ఎస్టీ కేసుతో పాటు అత్యాయత్నం దాడి వంటి పలు సెక్షన్లతో కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి కఠినంగ శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ చర్యలు చేపట్టాలని అలా జరగని పక్షంలో రాప్తాడు పోలీస్ స్టేషన్ ముందు బాధితులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న తెలిపారు. ఈసమావేశంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతో పాటు వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు చోళ సముద్రము శ్రీరాములు, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### వైసిపి ప్రభుత్వానికి

# రోజులు దగ్గరపడ్డాయి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇంటింటికీ వెళ్లడంతో పాటు రోడ్ షో కూడా నిర్వహించారు. టీడీపీ హయాంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే ఈ ఐదేళ్లలో వైసీపీ ఏం చేసిందో చెప్పాలన్నారు. పేరూరు ప్రాజెక్టుకు నీరందించేందుకు నేను 8వందల కోట్లు నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభిస్తే.. ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక దానిని పూర్తిగా మార్చేశారన్నారు. రిజర్వాయర్లను మార్చేసి.. జగన్ తో ఆర్భాటంగా శంకుస్థాపన కూడా చేయించారన్నారు. కానీ ఇప్పటి వరకు ఎక్కడా తట్టెడు మట్టి కూడా తీలేదన్నారు. పైగా రైతులకు పరిహారం ఇచ్చిన పరిస్థితి కూడా లేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే.. కచ్చితంగా ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే వారమన్నారు. మరోవైపు ప్రకాష్ రెడ్డి వచ్చాక గ్రామాల్లో రోడ్ల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. చెన్నేకొత్తపల్లి నుంచి వయా వెంకటంపల్లి, ఒంటికొండ, ఓబుళంపల్లి మీదుగా ధర్మవరం-పుట్టపర్తి లింక్ రోడ్డు వరకు ఉన్న సింగల్ రోడ్డును తవ్వి ఇప్పటివరకు వేయలేదన్నారు. ఐదేళ్ల పాటు ప్రజలకు అబద్ధాలు చెబుతూ.. దోపిడీలు, భూకబ్జాలు, సెటిల్మెంట్లతో కాలం గడిపారన్నారు. ఇలా మోసం చేసిన ఎమ్మెల్యేకి మీరే తగిన బుద్ధి చెప్పాలని సునీత పిలుపునిచ్చారు...

### మీ వాళ్లకు కూడా ద్రోహం చేస్తారా ?

మీ పై నమ్మకంతో మీ వెంట నడిచిన కార్యకర్తలు, నాయకులకు కూడా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు ద్రోహం చేశారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలోని వి.కే.నగర్, బసవతారకం నగర్ కు చెందిన 15కుటుంబాల వైకాపా నాయకులు టీడీపీలో చేరారు. పరిటాల సునీత తన క్యాంప్ కార్యాలయంలో వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ దశాబ్దాలుగా కాంగ్రెస్, వైసీపీలో ఉన్న నాయకులు కూడా మీ పార్టీని వీడుతున్నారంటే మీరు ఎంత బాధపెట్టారో అర్థమవుతోందన్నారు. అందుకే మీకు వచ్చే ఎన్నికల్లో శాశ్వతంగా రాజకీయ సమాధి ఉంటుందన్నారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.. శాషావలి, ప్రదీప్ వలి, సుదర్శన్.ల్, అరుణ్, భాస్కర్, సాయి, బబ్లు, మారుతి, యాసిన్, మధుసూదన్, ఇందిరా, సురేంద్ర, భాను, మహబూబ్, నిఖిల్ తదితరులు ఉన్నారు.



## రైతులకు పెట్టుబడి నిధి రావాలంటే చంద్రబాబు రావాలి

### ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం

శెట్టూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కంబదూరు మండలం కోటగుడ్డం గ్రామంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సోదరి రాధామాధవి, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రైతులకు ప్రతి ఏడాది పెట్టుబడి కోసం యేటా పంట సాగు చేసే సమయానికి రైతు ఖాతాకు రూ.20000లు ఆర్థిక సాయం ఇచ్చి ఆదుకుంటారని అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం



పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ అత్యంత వైభవంగా మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే నరసింహ స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిపై ఆశీనులను చేశారు. సతీ సమేత స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తదుపరి ఉత్సవమూర్తులను భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదనంతరం స్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపంలో కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు రావూరి గోవిందప్ప పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అవినాష్



శెట్టూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గం నారాయణపురం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు రావూరి గోవిందప్ప మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగు దేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అల్లుడు అవినాష్ నారాయణపురం గ్రామానికి చేరుకుని రావూరి గోవిందప్పా పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి టీడీపీ పార్టీ ఎళ్ల వేళల కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటమికి అతీతంగా క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

### -కరణం రమానందన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



లేపాక్షి మేజర్ న్యూస్: యువత చిన్న వయసులోనే గెలుపోటములను సమానంగా చూసి భవిష్యత్తు విజయానికి నాంది పలకాలని సమాజంలో వివిధ రంగాలతో పాటు మైనార్టీ యువత, విద్యార్థులు క్రీడల్లో ఉన్నత స్థానంలో చేరుకున్నప్పుడే విద్యా, ఉద్యోగాల్లో ప్రత్యేక స్థానం సాధించుకుంటారని వైఎస్ ఎంపిపి అంజినరెడ్డి, కోఆప్షన్ సభ్యులు బషీర్, సచివాలయ కన్వీనర్ నిస్సార్లు పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని కరణం రమామణి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ సౌజన్యంతో మైనార్టీ క్రీడాకారుల క్రికెట్ టోర్నమెంట్ నాలుగు రోజులుగా కొనసాగింది. శనివారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్లో విజేతగా నిలిచిన విన్నర్ రన్నర్ జట్టుకు నాయకులు బహుమతులను ప్రధానం చేసారు. అనంతరం వారు మాట్లాడుతు ఇలాంటి క్రీడలను ప్రోత్సాహించిన రమానందన్ సేవలు అమోఘమని, ఆయనకు మైనార్టీ యూత్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఏడాది రంజాన్ పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున క్రీడా పోటీలను నిర్వహిస్తామని క్రీడాకారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్సార్, సుదర్శన్ రెడ్డి జగన్నాథరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ వీడి వైసీపీలో చేరిక

**ఎమ్మెల్యే అనంత సమక్షంలో చేరిన టీఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం టీఎన్టీయూసీ (తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్) జిల్లా కార్యదర్శి రమణ ఆ పార్టీని వీడారు. శనివారం అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అనంత స్వగృహం వద్ద ఆయనతో పాటు అనంతపురం రూరల్ పంచాయతీ రామకృష్ణ కాలనీకి చెందిన విజయ్‌కుమార్, ఉదయ్ కుమార్, రాజేష్, పీరా, ఓబులేసు, సుబ్బారాయుడు తదితరులు వైసీపీ కండువా వేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు, అనంతపురం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి మరింతగా కొనసాగాలంటే మరోసారి వైసీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసమే తాము వైసీపీలో చేరినట్లు రమణ చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ విజయమే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు సుధాకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, హరి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించండి



**కదిరి, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర సాకార యాత్ర పేరుతో ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని జీవిమాను కూడలి నందు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే బాలక్రిష్ణ ప్రశంగించారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర ప్రజలను జలగలా పీల్చుకు తుంటున్నారని విమర్శించారు. అభివృద్ధి పేరుతో 12 లక్షల కోట్ల అప్పులు చేశారని, ఈ అప్పు రాష్ట్ర ప్రజలే భరించాలన్నారు. రాయలసీమలో సాగునీరు పారిస్తే.. జగన్మోహన్‌రెడ్డి రక్తం పారిస్తున్నారని మండి పడ్డారు. సొంత బాబాయ్ వివేకానందరెడ్డి హత్య చేసిన నిందితులను కాపాడు తున్నారని ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డి తల్లి, చెల్లిని వాడుకొని, నేడు వారిని రోడ్డున పడేశారని విమర్శించారు. ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలపై అనేక పన్నుల పేరుతో బాదుడే బాదుడు చేపట్టారన్నారు. మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలుఅవుతుందని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు జిల్లా అని, నేడు జిల్లాను పాతాళంలోకి తొక్కేశారని ఆరోపించారు. అలాగే రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలకు తెదేపా అండగా నిలబడిందని, ముస్లిం, మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల కోసం అమలు చేసిన పథకాలకు అడ్డమైన నిబంధనలతో కోత వేశారని పేర్కొన్నారు. రాజధాని కోసం రైతులు భూములను ఇస్తే.. నేడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. రైతులను నిలువునా ముంచారని, రైతుల ఉసురు తగిలి నామరూపాలు లేకుండా పోతారని శాపనార్థాలు పెట్టారు. ఈ సైకో ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి తరిమివేయాలని పిలుపునిచ్చారు. ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారని, అలాగే ఉద్యోగులకు అనేక హామీలిచ్చి వారిని కూడా జగన్మోహన్‌రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. రాబోయే ఎన్నికలలో మద్యం, డబ్బులకు మోస పోవద్దని, మీ ఓటుకు చాలా విలువుందని, ఆ ఓటుతో వైసీపీకి గుణపాఠం చెప్పాలన్నారు. టిడిపి విజయం కోసం మహిళలు, యువత తమ భుజాలపై మోయాలని పిలుపునిచ్చారు. కదిరి పట్టణం శ్రీ లక్ష్మి నరసింహస్వామి కొలువైన నేల అని, తెలుగుదేశం పార్టీకి కదిరి అడ్డాఅని, గత 20సంవత్సరాలుగా కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ మీ కోసం బతుకుతున్నారని, మీ సంక్షేమం కోసం పరితపిస్తున్న నాయకుడని, వచ్చే ఎన్నికలలో కందికుంట వెంకటప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే బాలక్రిష్ణ కోరారు. కదిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం తెదేపా కట్టుబడి ఉందని, వచ్చే ఎన్నికలలో మీరంతా కందికుంటను గెలిపించాలని మరోసారి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బాలక్రిష్ణ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేరు ఎత్తగానే కేకలు...ఈలలతో బహిరంగ సభ మారుమోగింది. జై..బాలయ్య.. జై కందికుంట అంటూ నాయకులు, కార్యకర్తలు నినదించారు. ఈ సందర్భంగానే హిందూపురం ఎంపీగా పోటీ చేస్తున్న బి.కె. పార్థసారథిని సైతం గెలిపించాలని ఎమ్మెల్యే బాలక్రిష్ణ కోరారు. కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, హిందూపురం ఎంపీ అభ్యర్థి బి.కె. పార్థసారథి, జిల్లా అధ్యక్షులు వెంకట్రాముడు, జనసేన, బీజేపీ నాయకులు, నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు ఏమయ్యాయి

▸▸ మొదటి పేజీ తరువాయి



నోచుకోలేదన్నారు. అలాగే కాల్వ నుంచి వచ్చే దుర్గంధం భరించలేకపోతున్నామని, వృద్ధులు చిన్న పిల్లలు అనారోగ్యాల పాలవుతున్నారని వాపోయారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అసలు ఎమ్మెల్యే ఎప్పుడైనా ఈ కాలనీల్లో పర్యటించారా అని ప్రశ్నించారు. ఆయన కాలనీలకు వస్తే.. చిన్న చిన్న సమస్యలు ఎందుకు పరిష్కరించలే దన్నారు. ఇలాంటి నాయకుల వలన ప్రజలకు ఏంటి ప్రయోజనం అన్నారు. అధికారంలోకి రాగానే ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం పై దృష్టి పెడుతామని హామీ ఇచ్చారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే.. కూటమి భారీ విజయం తథ్యమని దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, జయరాం నాయుడు, జనసేన వీర మహిళ రాయలసీమ అధ్యక్షురాలు పెండ్యాల శ్రీలత, జనసేన సీనియర్ నాయకుడు కాయగూరల లక్ష్మీపతి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తీయార్, రాయలసీమ బలిజ సంఘ యువజన అధ్యక్షుడు తొండపాటి రమేష్, మాజీ జెడ్పీ చైర్మన్ చమన్ సాబ్ తనయుడు డాక్టర్ ఉమర్, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గాండ్ల విశాలాక్షి, కార్పోరేటర్ బాబా ఫక్రుద్దీన్, మాజీ కార్పొరేటర్లు రాజారావు, వడ్డే భవాని, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దళవాయి వెంకట రమణ, టిడిపి నాయకుడు ఓంకార్ రెడ్డి, బిసి సెల్ నగర అధ్యక్షుడు సిమెంట్ పోలన్న, రాష్ట్ర బీసీ సెల్ నాయకుడు పరమేష్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, రాయల్ మురళి, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల నర్సింహులు, మాజీ ఎంపీటీసీ చంటీ, వడ్డే వెంకటేష్, తమ్మినేని వేణు, గోళ్ళ ప్రసాద్, అనీల్ నాయుడు, 40వ డివిజన్ నాయకులు రాయల్ మధు, తెలుగు యువత నగర కార్యదర్శి బోయ భార్గవ ప్రసాద్, బూత్ ఇంఛార్జి బోయ శ్రీనివాస్, ఓంకార్, విజయ్, జనసేన నగర కార్యదర్శి హిదాయాత్, హుస్సేన్, సంపత్, టి.రమేష్ మోహన్, సాయి కుమార్, మురళి, అనీల్, గణ, కార్తిక్, రవితేజ, జ్యోతి, రజియా, వెంకట లక్ష్మీ, వనజాక్షి పాల్గొన్నారు.

# జనసేనకు మద్దతుగా మెగాసేన..

## మెగా అభిమానులందరూ జనసేన కూటమి విజయానికి కృషి చేయాలి..

**పిఠాపురంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రచార పర్వంలోకి..**

**అఖిలభారత చిరంజీవి యువత రవణం స్వామి నాయుడు రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ పిలుపు..**



పిఠాపురం శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానంలో పూజలు చేయించిన అఖిలభారత చిరంజీవి యువత రవణం స్వామి నాయుడు, భవాని రవికుమార్



పవన్ కళ్యాణ్ ను గెలిపించాలని ఇంటింటా ప్రచారంలో మెగా అభిమానులు రవణం స్వామి నాయుడు, భవాని రవికుమార్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** జనసేనకు మద్దతుగా మెగాసేన నిలిచింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన అభ్యర్థులతో పాటు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థుల విజయానికి మెగా సైన్యం కదిలింది. శనివారం పిఠాపురంలోనే శక్తి పీఠం పాదగయ క్షేత్రం, శ్రీపాద శ్రీ వల్లభ దేవస్థానం, శ్రీ మహాలక్ష్మి దేవాలయాల్లో అఖిలభారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు, చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... త్వరలో జరగడం సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, కూటమి అభ్యర్థుల విజయానికి మెగా అభిమానులు శక్తివంతం లేకుండా కృషి చేస్తారన్నారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లి కూటమి అభ్యర్థుల తరపున మెగా అభిమానులు ప్రచార పర్వంలో పాల్గొనాలని సూచించారు. కూటమి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వ స్థాపనలో మెగా అభిమానుల పాత్ర గణనీయంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అఖిలభారత చిరంజీవి యువత రవీంద్రబాబు, ఏడిద శ్రీనివాసులు, ఏడిద బాబి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గుండె వైద్య శిబిరంలో పాల్గొన్న కాల్వ శ్రీనివాసులు



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలం తాళ్లకెర గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభ సందర్భంగా సావేరా హాస్పిటల్ డాక్టర్స్ ఆధ్వర్యంలో ఉచిత గుండె శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు గాను దాదాపుగా 250 మంది వచ్చి గుండెకి సంబంధించిన వైద్య పరీక్షలు చేయించడం జరిగింది. ఎస్సీ కమ్యూనిటీ యువతి, యువకులు ఆధ్వర్యంలో నిర్వహించు ఉచిత గుండె వైద్య శిబిరంనకు తాళ్లకెర ఎస్సీ కమ్యూనిటీ యువతి యువకులు పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట మండల నాయకులు గుమ్మగట్ట కన్వీనర్ గిరి మల్లప్ప, క్లస్టర్ ఇంచార్జిస్ కాల్వ సన్నన్న, కె.వి దొడ్డి నాగరాజు, తాళ్లకెర మల్లెల వెంకటేశులు, లీడర్స్ కొత్త కాపు సత్యనారాయణ రెడ్డి, ప్రకాష్ స్వామి, బెస్త శ్రీరాములు, నల్లే ఓబులేసు, కావలి చెన్నమలప్ప, మైనార్టీ గని సాబ్, గుండ్లపల్లి ఈశ్వర్ రెడ్డి, బెస్త వెంకటేశులు, జంగలి బొమ్మన్న, చాకలి సన్నన్న, మాదిగ వీరభద్రప్ప, మాదిగ పెన్నప్ప, వి ఎం వీరభద్ర, బాలకృష్ణ, హెచ్ రామకృష్ణ, బి ఎల్ ఎ బెస్త రామాంజనేయులు, గొల్ల మాజీ సర్పంచ్ ఈరన్న,మల్లెల్లి మల్లికార్జున, యు రామాంజనేయులు, టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుదే అధికారం టిడిపిని ఆశీర్వదించండి

**టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జరిగిన మండల ఉమ్మడి పార్టీల సమావేశానికి విచ్చేసిన టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణలకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరిన నాయకులకు అడుగడుగున పూల వర్షం కురిపించి గజమాలతో ఘనంగా స్వాగతించారు అంబేద్కర్ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి సభా వేదికకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన జరిగిందని ఐటి టెక్నాలజీ యువతకు ఉపాధి రైతులకు ఆసరా అన్ని రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి అరాచక పాలన కొనసాగుతోందని రాష్ట్రం అభివృద్ధి అట్టడుగు స్థాయికి చేరుకుందన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును అత్యధిక మెజారిటీతో గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి దశకు చేరుకుంటుందని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికలు అభివృద్ధికి అరాచకానికి సంబంధించినవని ప్రజలు గుర్తించాలని వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని రాబోయేది చంద్రబాబు ప్రభుత్వమేనని తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని ప్రజలకు సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో కరెంట్ బిల్లులు విపరీతంగా పెరిగాయని నిత్యావసరాల సరుకులు కూడా విపరీతంగా పెరగడంతో సామాన్య పేద ప్రజలు నానా అవస్థలు పడ్డారని ఈ పాలనకు ప్రజలందరూ చరమగీతం పాడాలని సూచించారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే నియోజకవర్గం లోని 114 చెరువులకు నీరు ఇవ్వడం జరుగుతుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నేడు అగళి మండలంలో రఘువీరారెడ్డి పర్యటన



అగళి మేజర్ న్యూస్: అగళి మండలంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి మరియు మడకశిర నియోజ కవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ రానున్నారు. అగళి మండలంలోని కోడిపల్లి, పూలపల్లి,దాసే గౌడనపల్లి, జంగమర హళ్లి,ముక్కడం పల్లి, రామనపల్లి,కురు సాంగనపల్లి, కసాపురం,ఎం ఎం పాల్యం, నరసాంభూది,హనుమయ్యన పాల్యం,గ్యార గొండనపల్లి, దొ క్కలపల్లి, బీరనపల్లి, ముత్తేపల్లి, హళ్లికేర, ఆర్.గొల్ల హట్టి,లక్ష్మీపురం, అమ్మాజీ క్షేత్రం తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొంటారని కన్వీనర్ లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకడానికి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల కన్వీనర్ లోకేష్ కోరారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న పాస్టర్‌కు ఆర్థిక సహాయం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన అసోసియేషన్ కమిటీ సభ్యులు, అసోసియేషన్ సభ్యుల సహకారంతో అసోసియేషన్ సభ్యుడు అనంతపురం పట్టణంలో తిరుమల నగర్ కింగ్ ఆఫ్ కింగ్ చర్చి పాస్టర్ శ్యామ్ సన్ నాయక్ బ్రెయిన్ స్ట్రోక్ వల్ల బెంగళూరు సెయింట్ జాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తోటి సేవకుడు ఆరోగ్యంతో ఇంటికి రావాలని అనంతపురం పట్టణం రాచానపల్లి గ్రామం యేసు కృపా మందిరం కమిటీ వారు ప్రార్థనలు చేశారు. అసోసియేషన్ తరపున వారి కుటుంబానికి రూ 20,250లు వారి కుటుంబ సభ్యులకు శనివారం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ పి మార్కు, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనష్షే, ట్రెజరర్ పాస్టర్ జీవన్ బాబు , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్ జహంగీర్ జాషువ, సుధాకర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ సమక్షంలో బిజెపిలో చేరిన మాజీ సర్పంచ్..



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలోని మలక వేమల పంచాయతీ మాజీ సర్పంచ్, వైసిపి నాయకుడు టి. వెంకటరమణ శని వారం ధర్మవరం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ సమక్షంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలోకి చేరారు. మాజీ సర్పంచ్ కు ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ గెలుపు కోసం పంచాయతీ పరిధిలో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయ నతోపాటు పలువురు నాయకులు పార్టీలోకి చేయడం జరిగింది. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవండి

### – జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ వెన్నం శివరామిరెడ్డి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవండని జె సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వెన్నం శివరామిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం శింగనమల నియోజకవర్గంలోని మద్దిపల్లి, నారాయణరెడ్డి పల్లెలో మన ఊరికి మన వీర కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. విద్యకు వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. సంక్షేమాన్ని అభివృద్ధిని చేసి చూపి ప్రజలకు చేరువయ్యారని తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ల సహకారంతో ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదని తెలిపారు. ప్రజలలో ఈ ప్రభుత్వంపై ప్రత్యేక గుర్తింపు ఉందని రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సాధారణ వ్యక్తిగా ఉన్న ఎం వీరాంజనేయులు మీ అండదండలు అందించాలని కోరారు. సామాన్యుడు ప్రజాప్రతినిధి కావాలంటే ప్రజల ఆశీస్సులు ఎంతో అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



## వైఎస్సార్సీపీతో ఇంటింటా సంక్షేమాభివృద్ధి

### – టీడీపీ హామీలను నమ్మి మోసపోవద్దు – "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి – ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్** : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటా సంక్షేమాభివృద్ధి జరిగిందని, ఎన్నికలు దగ్గర పడటంతో టీడీపీ అధినేత చంద్రబాబు, ఆ పార్టీ నేతలు ఆచరణ సాధ్యంకాని హామీలు ఇస్తారని, వాటిని నమ్మి మోసపోవద్దని శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు కోరారు. పుట్లూరు మండలం మడ్డిపల్లి, నారాయణరెడ్డిపల్లి, సూరేపల్లి, గొల్లపల్లి, అరకటవేముల, కొండాపురం గ్రామాలలో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో కలిసి ఆయన గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు.గ్రామాల్లో ప్రజలు అడుగడుగునా నీరాజనం పలుకుతూ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరుగుతూ అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగ క్షేమాలను తెలుసుకున్నారు. జగనన్న చేసిన ఐదేళ్ల పాలనలో అందిన సంక్షేమ పథకాల లబ్ధిని ఆయా కుటుంబాలకు గుర్తు చేశారు. "ఫ్యాన్ " గుర్తు కు ఓటు వేసి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనను గెలిపిస్తే మీ అందరి సేవకుడిగా పనిచేస్తూ, అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని కోరారు.వీరాంజనేయులు మాట్లాడుతూ.. 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక నెరవేర్చకుండా ప్రజలను నిండా ముంచారని గుర్తు చేశారు. టీడీపీ వారు నెరవేర్చలేని అబద్ధపు హామీలతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. జగనన్న ఐదేళ్లలో చేసిన సంక్షేమాన్ని ఇంటింటికి వెళ్లి ధైర్యంగా ఫలానా చేసామని చెప్పుకుంటున్నామని, టిడిపి పాలనలో ప్రజలకు చేసిన ఒక్క మేలునైనా ధైర్యంగా చెప్పగలరా అని ప్రశ్నించారు.





మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి "ఫ్యాన్" ప్రభంజనం ఖాయమన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల ఇబ్బందులను చూసిన ముఖ్యమంత్రి జగనన్న పేదల అభ్యున్నతి కోసం నవరత్నాలు తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ సేవకుడినే..

### – మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి – ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజ కవర్గ ప్రజలకు తానెప్పుడు సేవకుడైనని మరో మారు ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజ లను ఎమ్మెల్యే దు ద్దుకుంట శ్రీధర్ రెడ్డి కోరారు. శనివారం నల్లమాడ మండలం కేంద్రంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని మండల కేంద్రంలోని ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థిం చారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అందించా మని, ప్రతి ఇంటికి సంక్షేమం జగనన్న ప్రభుత్వ పథకాలు అందించడం జరిగింద న్నారు. ఐదు సంవత్సరాలలో పేద ప్రజలకు అనేక అబివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. దొంగలు అంత కలిసి ఊర్లు పంచూకున్నట్టు ప్రజలని మోసం చేసిన వారంతా ఒక్కటై కూటమి పేరుతో ప్రజలను మభ్య పెట్టడానికి వస్తుస్తు న్నారని వారి మోసపూరిత మాటలను నమ్మ కుండా వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి కూటమికి బుద్ధి చెప్పాలి. ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వ్యక్తి చంద్ర బాబు అని విమర్శించారు. నమ్మ కానికి మారు పేరు జగనన్న నయవంచ నకు మారు పేరు చంద్ర బాబు ఆరోపించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు మేలు చేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ సునీతా బాయి, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వండి

### – ప్రచార కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్

తలుపుల, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఐదు సంవత్సరాలుగా సంక్షేమ పాలన చూస్తున్నారని, సంక్షేమ పాలన కొనసాగించాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలకు కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ కోరారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని తురక వాండ్లపల్లి కొలతలవాండ్లపల్లిలో ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓట ర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్య ర్థితో పాటు మాజీ ఎమ్మెల్యే అత్తార్ భాష ఇతర నాయకులు పాల్గొనగా వైయస్సార్సిపి నాయకులు గ్రామాల ప్రజలు గజమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో మళ్ళీ వైఎస్సార్సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కోరారు.



కార్యక్రమంలో కదిరి అసెంబ్లీ ఇంచార్జ్ పూల శ్రీనివాసులు రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్, నాయకులు జక్కల ఆదిశేషు మండల నాయ కులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే తెలుగుదేశం పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అన్నారు. ఆమెమండల పరిధిలోని మందలపల్లి, జౌకలదిన్న, కరావులపల్లి, గడ్డం తండా, కందితాండా, కరావులపల్లి తాండా, కజాపురము గ్రామాలలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామాలో మహిళలు హారతులు పట్టగా కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆమె గడపగడపకు తిరుగుతు తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టగానే బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం కింద అమలు పరిచే సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్లకు వివరించడం జరిగింది. వైకాపా అధికారం చేపట్టగానే రాష్ట్రంలో అరాచక పాలన సాగిందని, అభివృద్ధిని మరిచి దోచుకోవడం, దాచుకోవడమే కార్యక్రమంగా వారి పాలన సాగిందని ఆమె విమర్శించారు. గ్రామాలలో నేటికి తెలుగుదేశం ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే ప్రజలకు కనిపిస్తున్నాయి గాని ఈ ప్రభుత్వం చేపట్టిన ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు లేకపోవడం శోచనియమని ఈ రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే ఏకైక మార్గం చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడమేనని, అందుకు ప్రజలు కూడా సిద్దంగానే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామాలలో మహిళలతో ముచ్చటిస్తు గ్రామాలలోని తాగునీటి సమస్యలు గాని, విద్యుత్ సమస్యలు గాని, రోడ్ల సమస్యలు గాని తీర్చింది తెలుగుదేశం పార్టీనేనని, అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.4వేలు, ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రూ.15వేలు వ్యవసాయ పెట్టుబడులు, కుటుంబంలో చదివే ప్రతి పిల్లవాడికి రూ.15వేలు చొప్పున అందజేసి ఆదుకుంటామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. త్వరలో జరుగనున్న సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా బికే పార్థసారథిని గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మాజీ ఎంపిపి విద్యాధరణి, మాజీ సింగల్విండో అధ్యక్షులు ఉత్తమ్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి గోపాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్‌రెడ్డి, మైనార్టీ కార్యదర్శి పిరోజ్ బాషా, మల్లాపల్లి శ్రీధర్, మాజీ ఎంపిటిసి యువశేఖర్, బాలకృష్ణ చౌదరి, బొబ్బిలిరామ్మోహన్, నరసారాం, ప్రభాకర్, కన్నారెడ్డి, సాయికుమార్, లక్ష్మీపతి, బెల్లాలచెరువు చంద్ర, పాలసముద్రం మనోహర్, నాగారజు, వేణుగోపాల్, జగదీశ్ నాయక్, రామాంజినేయరెడ్డి, గంగిరెడ్డి, నాగేంద్ర, శ్రీనివాసులు, నరసింహులు, శ్రీనివాసులుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# ఘనంగా ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాల వార్షికోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలో 2021-2024 బ్యాచ్ విద్యార్థులు ఘనంగా వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన కళాశాల కరస్పాండెంట్ సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల కరస్పాండెంట్ సుబ్రమణ్యం మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కళాశాలకు మరియు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోటీ ప్రపంచంలో కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని, మీరు మంచి స్థితికి చేరుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అధ్యాపకులు జునీద్ భాషా, నంద, అరవింద్, హరీష్, బాలమోహన్, కవిత, శ్వేత, నౌరీన్, పుష్ప తదితరులు మరియు కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జోరు ప్రచారంలో తెదేపా

**-ఉమ్మడి అభ్యర్థిని సవితను గెలిపించండంటు అభ్యర్థన**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలో శనివారం తేదేపా, జనసేన, బిజేపి నాయకులు ముమ్మర ప్రపచారం నిర్వహించారు. స్థానిక దుర్గానగర్, సాయినగర్‌లలో ఇంటింటా ప్రచారం చేశారు. వైసిపి పాలనలో రాష్ట్రం అదోగతి ఐందని, రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఏపి ఉందని, యువతకు బంగారు భవిత వచ్చి, ఏపీ అభివృద్ధి జరిగి, పరిశ్రమలు రావాలంటే తేదేపా గెలవాలని, ఈ సైకో పాలనను అంతమొందించి సైకిల్ ప్రభుత్వానికి ఆహ్వానం పలుకుదాం అని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి వెంకటరాముడు, కన్వీనర్ సిద్దలింగప్ప, చల్లాపల్లి రామకృష్ణ, డివి ఆంజనేయులు, మాజి ఎంపిటిసి క్రిష్టప్ప, సుర్యనారాయణ, సూరి, రామాంజి, జనసైనికులు నాగరాజు, బిజేపి సోము, మోహన, మహిళ నాయకురాలు అనుసుయమ్మ, నాగమణి, మారుతి, అశ్వర్థ, చలపతి, కోతుల మూర్తి, సురేష్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లదాసరిపల్లి గ్రామంలో ప్రజాగళం

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయినా గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి నియోజకవర్గంలోని నల్లదాసరిపల్లి గ్రామంలో ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా పర్యటించడం జర్గింది. ప్రతి ఇంటికి వెళ్లి ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయినా గుమ్మనూరు జయరాంను ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంచార్జ్ బి. కృష్ణమూర్తి గారు, బి. రాజు, గురుస్వామి, ఎర్రిస్వామి, ఓబులప్ప, సీను, సింహాద్రి, ఆదిలింగ, వంశీ, ఆది, సాంబ, జగన్నాథ్, నారాయణ స్వామి, కమలయ్య, నగేష్, వెంకటరాముడు, దివాకర్, హనుమన్న మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

పలువురు తేదేపా నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన గుమ్మనూరు నారాయణస్వామి : గుంతకల్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్లు నియోజకవర్గ నెలగొండ గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలను, కార్యకర్తలను పరిచయం కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గ టీడీపీ ఆఫీసులో మర్యాదపూర్వంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ తనయుడు ఇంచార్జ దేవర భరత్ కుమార్, దేవర హరి, దేవర జయప్రకాష్, దేవర కళ్యాణ్, దేవర సంజప్ప, దేవర హేమంత్ కుమార్, పండు, దాదా ఖలందర్, లక్ష్మి నారాయణ, కోటి, చంద్రశేఖర్, లీల ప్రసాద్, జీవన్ కుమార్, సుంకన్న, ఓబులేష్, హనుమప్ప, సూరి, సయ్యద్ ఖాజావాలి మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# తెదేపాలోకి పెరుగుతున్న వలసలు

**-వైసీపీ అరాచకాలు భరించలేక సొంతగూటికి చేరుకున్న 27 కుటుంబాలు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల తెలుగు దేశం పార్టీ కార్యలయం నందు ఈదుల బాలాపురం మరియు రేణుక నగర్ నుంచి 27 వైసిపి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, ఒక్క అవకాశం అని చెప్పి రాష్ట్రాన్ని మరో 20 సంవత్సరాలు వెనక్కినేట్టారని కావున రాష్ట్రం మా ప్రాంతం అభివృద్ధి కావాలంటే నారా చంద్రబాబునాయుడుతో సాధ్యమని గ్రహించి 27 కుటుంబాలు పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో సొంత గూటికి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారందరినీ స్వాగతించి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మీరు తిరిగి సొంతగూటికి రావడం చాలా ఆనందంగా ఉందని మీకు భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు సూరి, మండల కన్వీనర్ సిద్దిలింగప్ప, చంద్ర, వెంకటరమణ తదితరులు పాల్గోన్నారు.

# టిడిపిని గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం



**పరిగి, మేజర్ న్యూస్** :పరిగి మండలంలోని బోరెడ్డి పల్లి పరిగి గ్రామా లలో శనివారం నాడు తెలుగు దేశం, జన సేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సవిత మ్మ, ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి మద్ద తుగా పరిగి మండలం తెలుగుదేశం జనసేన నాయకులు ప్రచారం నిర్వహించారు. టిడిపిని గెలిపించండి మరిన్ని అభివృద్ధి పథకాలు తీసుకొస్తారు చంద్రబాబు నాయుడు అంటూ ఓటర్లను కోరారు. బోరెడ్డిపల్లి పరిగి గ్రామాలలో ఇంటింటా నాయకులు, కార్యకర్తలు తిరుగుతూ యువతకు జాబ్ రావాలన్న రాష్ట్రానికి పరిశ్రమలు రావాలన్నా బాబు రావాలని నాయకులు, కార్యకర్తలు తెలియజేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రమైన సోమందేపల్లిలోని నల్లగొండ్రాయన పల్లి వద్ద 700 సర్వే నెంబర్ లో గుడిసెలు వేసుకొని ఉన్న నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం భూ హక్కుల పరిరక్షణ భూసాధన కమిటీ ను ఎన్నుకున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి బాలస్వామి తెలిపారు.

# ఇంటింటి ప్రచారం నిర్వహించిన తెదేపా నాయకులు



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం కంబాలపల్లి పంచాయతీ బీదానపల్లి, శ్యాపురం గ్రామాలలో తేదేపా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బాబు ష్యురిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగు దేశం పార్టీ, జనసేన, బీజేపీ, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికే పార్థసారథిని అఖండ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఈ చిన్నప్పయ్య, మాధవ నాయుడు, నరసింహులు, పి చంద్రమౌళి, సుబ్బరత్నమ్మ, నరహరి,టైలర్ ఆంజనేయులు, కోకిర స్వామి, అశ్వత్ నారాయణ, కే చెన్నకేశవులు, నాగేంద్ర, ఎస్ అక్బర్, నరసింహులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కస్తూరిబా గాంధీ పాఠశాలలో ప్రతిభ కనబరచిన ఆణిముత్యాలు

అగళి మేజర్ న్యూస్ ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సర ఫలితాలు వెలువడిన సందర్భంలో అగళి మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభను కనబరిచారు అని ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ తెలిపారు. ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూపులో రెండవ సంవత్సరంలో మొత్తం 24 మంది విద్యార్థినీలు పరీక్ష లు వ్రాయగా 20 మంది ఉత్తీర్ణులై 83 శాతం వచ్చిందని,మొదటి సంవత్సరంలో 25 మంది పరీక్షలు రాయగా 12 మంది ఉత్తీర్ణులై 48 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో అత్యధిక మార్కులు ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూప్ నకు చెందిన వారిలో ప్రథమ స్థానంలో జి.నిర్మల 910 /1000 మార్కులతోను, ద్వితీయ స్థానంలో ఎస్. పల్లవి 909/1000 మార్కులతోనూ, తృతీయ స్థానంలో ఆర్.శ్వేత 872 /1000 మార్కులు సాధించగా, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రథమ స్థానంలో సి. వర్ష 440 /500 మార్కులతో,ద్వితీయ స్థానంలో ఎం.కావ్య 439/500 మార్కులతో,తృతీయ స్థానంలో పి.భవ్య 401/500 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినీలను మరియు ఉత్తమ బోధనకు కృషిచేసిన అధ్యాపకులను సైతం ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ అభినందనలు తెలిపారు.

## విస్తృతంగా దుద్దుకుంట కిషన్‌రెడ్డి ప్రచారం..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలో సున్నంపల్లి పంచాయితీ పరిధిలో గల పెద్దగుట్లపల్లి, సున్నం పల్లి, మలకవారి పల్లి, గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి, తన తండ్రి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని మళ్ళీ అఖండ మెజార్టీతో గెలిపించాలని గ్రామా ల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు గురించి వివ రిస్తూ అలాగే ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి గురించి తెలుపుతూ ఓటర్లకు వివరిస్తూ ఫ్యానుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైకాపా ప్రభుత్వంతోనే అందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతాయని ఆయన తెలిపారు. అంతకుముందు నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ రాజు నాయుడు, అగ్రి బోర్డు చైర్మన్ లక్ష్మారెడ్డి, టౌన్, కన్వీనర్, కృష్ణారెడ్డి, సర్పంచులు గోవిందు, రామచంద్ర రెడ్డి, రైతు సంఘం నాయకులు అశ్వత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆది, ఎంపీటీసీ గంగులప్ప, పురు షోత్తం రెడ్డి, రఘునాథ్ రెడ్డి కార్యకర్తలు ఉన్నారు.

## మాజీ మంత్రి పల్లె సమక్షంలో టిడిపిలోకి వైకాపా సర్పంచ్

ఓబులదేవరచెరువు: మేజర్ న్యూస్: మండల పరిధిలో తుమ్మలకుంట్లపల్లి పంచాయతీ సర్పంచ్ శ్రీదేవి వైకాపాను వీడి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో శనివారం తెలుగు దేశం పార్టీలో చేరారు. ఆమెతోపాటు మరి కొన్ని కుటుం బాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరికి ఆయన తెదేపా కండువాలు కప్పి సాధారంగా ఆహ్వా నించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు, తెలుసుకొని భవిష్య త్తులో ప్రజలకు ఉప యోగపడతాయని పార్టీలో చేరుతున్నట్లు సర్పంచ్ చెప్పారు. పార్టీలో చేరిన వారికి తెలుగుదేశం అండదండగా ఉంటుందని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని పల్లె రఘునాథ్ రెడ్డికి భరో సాని ఇచ్చారు. అనం తరం ఆయన మాట్లా డుతూ రోజురోజుకు ఈ ప్రాంతంలో తెలు గుదేశం పార్టీ పట్ల నమ్మకంతో వస్తున్న వారికి అన్నివేళలా అండగా ఉంటామ న్నారు. చంద్రబాబు తోనే రాష్ట్ర భవిష్యత్తు మెరుగవుతుందని నమ్మి ప్రజలు వైకాపా పట్ల నమ్మకం కోల్పో యారని ప్రజలు గ్రహిం చారని ఆయన తెలి పారు. రాబోవు రోజుల్లో తెలుగుదేశం అధికారంలోకి రావడం ఖాయమని, తద్వారా అందరికీ సమ న్యాయం జరుగుతుం దన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నిక ల్లో పుట్టపర్తి ఉమ్మడి అభ్యర్థి, పల్లె సింధూర రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపిం చాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయ చంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబులరెడ్డి, జయన్న, పార్టీలోకి చేరిన వారు స్థానిక నాయకులు, కార్యకర్తలు జనసేన నాయకులు ఉన్నారు.



# పుట్టపర్తిలో వైసిపికి కోలుకోలేని భారీ దెబ్బ..

**– వైసీపీని వీడి సుమారు 5వేల మందితో పుట్టపర్తి వైసీపీ కౌన్సిలర్ రామ్ లక్ష్మణ్ అధ్వర్యంలో టీడీపీలోకి చేరిక**



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్** : పుట్టపర్తిలో వైసిపికి భారీ షాక్ తగిలింది. పుట్టపర్తి పట్టణ కౌన్సిలర్ రామ్ లక్ష్మణ్ సోదరుల అధ్వర్యంలో సుమారు 5వేల మంది వైసీపీ కార్యకర్తలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, యువ నాయకుడు పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి,జన సేన పార్టీ ఇన్ ఛార్జ్ పత్తి చంద్రశేఖర్ సమక్షంలో టీడీపీలోకి చేరారు. అంతకు ముందు రామ్ లక్ష్మణ్ సోదరుల అధ్వర్యంలో పుట్టపర్తి మున్సిపాలిటీ చెందిన వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు రోడ్ షో కుభారీగా తరలి వచ్చారు. వేలాది మంది అభిమానులు మధ్య పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి యువకులు నృత్యాలు చేస్తూ మహిళలు హారతులు పట్టి డప్పు వాయిద్యాల మధ్య అపూర్వ స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పూల వర్షం కురిపించారు. ఈ రోడ్ షో కర్ణాటక నాగేపల్లి నుంచి బుక్క పట్నం మండలం జానకంపల్లి, బుక్కపట్నం, కొత్త చెరువు, మామిల్ల కుంట, సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, ఎనుమల పల్లి సర్కిల్, చిత్రావతి రోడ్డు, పుట్టపర్తి పట్టణంలో మీదుగా సత్యమ్మ గుడి సర్కిల్ వరకు రోడ్ షో సాగింది.

## టీడీపీ సూపర్ సిక్స్ పథకం నచ్చే పార్టీలోకి చేరాం



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాలు నచ్చే తెలుగుదేశం పార్టీలోకి చేరామని కొత్తచెరువు మండలం పోతులకుంటకు చెందిన పలు కుటుంబాలు పేర్కొన్నాయి. శనివారం పుట్టపర్తి లోని టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టిడిపి కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలన లో ఏ మాత్రం న్యాయం జరగలేదని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి చేయలేదని అందుకే తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు, పల్లే రఘునాథ్ రెడ్డి పై నమ్మకంతోనే చేరామని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అయితేనె అభివృద్ధి జరుగుతుందని, రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. సమిష్టి కృషితో టీడీపీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన పిలుపనిచ్చారు. వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన వారు రామచంద్ర రెడ్డి, నాగేశం, ఆంజనేయులు, ఆదెప్ప, ,కోనప్ప గారి సూరి ,ఆంజనేయులు తోపాటు పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ కార్యక్రమంలో సాలక్క గారి శ్రీనివాసులు,పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, రమేష్, సురేష్, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, వెంకట్ నారాయణ కేశప్ప శివ హరి బేల్దారి చెన్నప్ప సోముతో పాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. 8 మంది వ్యవసాయ కూలీలకు గాయాలు

**– స్వల్ప గాయాలతో బయటపడ్డ వ్యవసాయ కూలీలు**



మడకశిర మేజర్ న్యూస్ : పొట్టకూటికోసం వెళ్ళిన వ్యవసాయ కూలీల ఆటో బోల్తాపడడంతో ఎనిమిది మంది మహిళా వ్యవసాయ కూలీలు గాయాల పాలు అయిన సంఘటన గ్రామీణం లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని గౌడనహల్లి గ్రామానికి చెందిన 8 మంది మహిళ వ్యవసాయ కూలీలు చంద్రకచెర్ల గ్రామంలోని ఓ భూస్వామి పోలం పనులకు శనివారం ఉదయం ఆటోలో తరలి వెళ్లారు.పొలం పనులను ముగించుకొని స్వగ్రామం గౌడనహల్లికి ఆటోలో తరలివస్తుండగా మార్గమధ్య ఆటో అదుపుతప్పి, యాద్రిచకంగా రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి బోల్తా పడింది. ఆటోలో కూలీలు తరలివస్తుండగా మార్గమధ్య ఆటో అదుపు తప్పి యాద్రిచకంగా రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి బోల్తా పడింది.దీంతో ఆటోలో ఉన్న ఎనిమిది మంది మహిళా వ్యవసాయ కూలీలు చల్లాచదురుగా రక్త స్రావంతో కూడుకొన్న గాయాలతో రోడ్డుపై పడిపోయారు. కాగా ఈ సంఘటన లో విద్యుత్ స్థంభం తునా తునకలు కావడం విశేషం. ఈ ప్రమాదం గౌడనహళ్ళి సమీపంలో చోటు చేసుకోవడంతో గ్రామీణులు గుర్తించి వెంటనే 108 వాహనంలో చికిత్స నిమిత్తం మడకశిర హాస్పిటల్ కు తరలించారు.గాయపడ్డ బాదిత మహిళల కూలీలకు వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి అనంతరం పలువురి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హిందూపురం ప్రభు త్వాసుపత్రికి తరలించారు . ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్ ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యేఈరన్నలు హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు.మడకశిర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## సీనియర్ పాత్రికేయుడు శివానంద మృతి



మడకశిర మేజర్ న్యూస్ : సుదీర్ఘ కాలం పాటు ప్రజాశక్తి ఇతర పత్రికలో పనిచేస్తూ వస్తున్నసీనియర్ పాత్రికేయు డు అమరాపురంకు చెందిన శివానంద శుక్రవారం రాత్రి తుది శ్వాసవిడిచాడు. బాధిత శివానంద ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వస్తున్నాడు.శుక్రవారం రాత్రి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారి శివానంద తుదిశ్వాస విడిచాడు.శివానంద మృతి విషయాన్ని తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్ మాజీ ఎమ్మెల్యే ఈరన్నలు వేరువేరుగా మండల కేంద్రము అమరా పురం లో మృతుడి నివాసం కు చేరుకొని శివానంద పార్థివ దేహం పై పూలమాలలను వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ మీ కుటుంబ బాగోగుల కోసం అండగా నిలుస్తుందని నేతలు పేర్కొన్నారు. శివానంద మృతి విషయం తెలుసుకున్న నియోజ కవర్గంలోని విలేకరులందరూ కలిసికట్టుగా తరలి వెళ్లి పార్థివ దేహం పై పూలమాలను వేసి నివాళులర్పించి తోటి విలేకరి అంతిమయాత్రలో పాల్గొన్నారు.




ఎమ్మెల్యే బాలక్రిష్ణకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, ఖాద్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే బాలయ్య స్వామివారి చిత్ర పటాన్ని బహుకరిస్తున్న అర్చకులు

# ఎమ్మెల్యే బాలకృష్ణకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

**- ఖాద్రీ నృసింహుడిని దర్శించుకొన్న ఎమ్మెల్యే బాలయ్య - ఆలంఖావాలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**

కదిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్త ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర సాధికార యాత్ర పేరుతో సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హెలీక్యాప్టర్ ద్వారా కదిరికి చేరుకొన్నారు. అక్కడ ఎమ్మెల్యే బాలక్రిష్ణకు కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, ఇతర నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

### ఖాద్రీశుడిని దర్శించుకొన్న ఎమ్మెల్యే బాలకృష్ణ

కదిరి పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే బాలకృష్ణ పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొన్నారు. ఆయన రాకను పురస్కరించుకొని ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామి వారి ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే బాలక్రిష్ణతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సైతం పాల్గొన్నారు. పూజల అనంతరం స్వామి తీర్థప్రసాదాలను, స్వామి వారి చిత్ర పటాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ఎ.వి. నరసింహాచార్యులు అందజేవారు.

### ఆలంఖావాలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు :

పట్టణంలోని హిందూపురం క్రాస్ ప్రాంతంలో ఉన్న ఆలంఖావాలీ దర్గా నందు ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే బాలక్రిష్ణతో పాటు పలువురు ముస్లింలు ఈ ప్రార్థనలలో పాల్గొన్నారు. కార్యక్రమాలలో తెదేపా నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జ్ భైరవప్రసాద్, శివశంకర్, మహిళా నాయకురాలు పర్వీన్‌భాను, డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్ అల్పాముస్తఫా, మహబూబ్‌బాషా, కె.ఎస్. బహావుద్దీన్, రంగారెడ్డి, ఫయాజ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో విస్తృత పర్యటన..

**- గుమ్మనూరు ఈశ్వర్**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** తెలుగుదేశంపార్టీలోనే మహిళలకు పెద్దపీట వేసిందని మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. మండలంలోని ఖాదర్పేట, ఓబుళాపురం గ్రామాల్లో శనివారం ఎన్డీయే కూటమి నాయకులకు, గ్రామంలోని టిడిపి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు కార్యకర్తలతో కలిసి గుమ్మనూరు ఈశ్వర్ పర్యటించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. సూపర్ సిక్స్ పథ కాలుపై అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక టీడీపీ కార్యాలయంలో మండల నాయకులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దాసరి లక్ష్మి కాంతమ్మ, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్ వైయూ రామాంజనేయులు, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు



రమేష్నాయక్, టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు బొమ్మా మోహన్ కృష్ణ, జనసేన మండల అధ్యక్షులు ధనుంజయ, బీజేపీ మండల అధ్యక్షులు అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 500 కుటుంబాలు టిడిపిలోకి చేరిక..

**- కాలువ శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరిన ఈడిగ కులస్తులు, మహిళలు**



రాయదుర్గం మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం 500 ఈడిగ కులస్తులు కుటుంబాలు రాయదుర్గం తెలుగుదేశం అభ్యర్థి కాలువ శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఈడిగ కులస్తులు తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, తెలుగుదేశం రాయదుర్గం టిడిపి అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాయదుర్గం నియోజకవర్గం లో ఉండే ఈడిగ కులస్తులు 500 కుటుంబాలు శనివారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన గురు ప్రసాద్ సాయి ప్రకాష్ అరవింద్ రంగనాథ్ గోపి సురేష్ బాబు రంజిత్ కుమార్ రాకేష్ రామాంజనేయులు గురుస్వామి ఏకాంతప్ప మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీరి 500 ఈడిగ కులస్తులు తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్రంలో రాక్షస పాలన పరిపాలిస్తున్న జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన అంతం చేయడానికి, ఏకధాటిగా నియోజకవర్గంలో ఉన్న 500 కుటుంబాలు కాల్వ శ్రీనివాసులు గెలిపించడానికి పార్టీలో చేరమన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో రాయదుర్గం తెలుగుదేశం అభ్యర్థి కాలువ శ్రీనివాసులు అత్యధిక మెజారిటీ గెలిపిస్తామని వారు హామీ ఇచ్చారు. అనంతరం పార్టీలో చేర్చుకున్న కాలువ శ్రీనివాసులు ప్రసంగిస్తూ నాపై నమ్మకంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వదిలి తెలుగుదేశం పార్టీలకు వచ్చిన కుటుంబాలకు నా అండదండలు సంపూర్ణంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకొచ్చిన వెంటనే తెలుగుదేశం మేనిఫెస్టో ఇచ్చిన హామీలన్నీ ప్రజలకు అందేలా శక్తి వంచనీయ లేకుండా కృషి చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల నుండి ఇసుక మద్యం గంజాయి మాఫియాలకు ఆద్యం పోశారన్నారు. ఇలాంటి ఆరాచక పాలన స్వస్తి పలకడానికి ప్రజలు ముందుకు వచ్చి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాడాలని రాయదుర్గం ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, గోపి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



# చిలమత్తూరు మండలంలో వసుంధర దేవి ఎన్నికల ప్రచారం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : లెజెండ్ నందమూరి బాలకృష్ణకి ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించడమే లక్ష్యం గా చేపడుతున్న ప్రచారంలో భాగంగా నందమూరి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర దేవి శనివారం సోమగట్ట మధుగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకొని ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కావున ఉమ్మడి కూటమి శ్రేణులు అభిమానులు లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం వద్దకు విచ్చేయాలని తెలిపారు. అలాగే సోమఘట్ట, పలగలపల్లి, చాగలేరు, మొరుసలపల్లి పంచాయతీల లో జరుగు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు, హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ, ఎంపి అభ్యర్థి బి కె. పార్థసారథిలను గెలిపించండి అని ప్రచారం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, నందమూరి బాలకృష్ణ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## టీడీపీలో పలువురు చేరిక..

**అనంతపురం, మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం, ఆత్మకూరు మండలం, పి.యాలేరు గ్రామానికి చెందిన 10కుటుంబాల వైకాపా నాయకులు, కార్యకర్తలైన హరిజన ఓబుళపతి, హరిజన వెంకటేష్, హరిజన పెద్దన్న, హరిజన ఎర్రిస్వామి, హరిజన ఓబిలేసు, హరిజన సురేష్, హరిజన నారాయణ, హరిజన ధనుష్, నాగరాజు, మల్లయ్య తదితరులు, స్థానిక పంచాయతీ, మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో, పరిటాల శ్రీరామ్ సమక్షంలో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో టిడిపిలో చేరడం జరిగింది.



# వడదెబ్బ సోకకుండా జాగ్రత్తలు పాటించాలి



**ఉరవకొండ,మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా వేసవి ఉష్ణోగ్రతలు మండిపోతున్నా యని, వడదెబ్బ సోకకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్య విద్యా బోధకులు యు వెంకటరమణ తెలిపారు. శనివారం పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నింబగల్లు ఎస్సీ కాలనీ లో డాక్టర్ పివి అనికేత్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ వడదెబ్బ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండలో ఎక్కువ తిరగడం వల్ల, నీరు సరిగా తీసుకోకపోవడం వలన శరీర ఉష్ణోగ్రత పెరిగి, నీటి శాతం తగ్గి వడదెబ్బకు గురి అవుతారని తెలిపారు. తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, శరీర ఉగ్రత పెరగడం, నీరసంగా ఉండడం లాంటిది వడదెబ్బ లక్షణాలుగా గుర్తించుకోవాలన్నారు. వడదెబ్బకు గురైన బాధితులు సకాలంలో చికిత్స తీసుకోక నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రాణాపాయం ఏర్పడుతుందన్నారు. గర్భవతులు, వృద్ధులు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఎండలో తిరగకూడదని తెలిపారు. వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ప్రజలు తమ పనులను ఉదయం 10గంటల లోపు ముగించుకోవాలని తప్పనిసరి అయితే తల పైన రుమాలు, టోపీ ధరించాలని, తెల్లటి వదులుగా ఉన్న నూలు వస్త్రాలు ధరించాలని దిశా నిర్దేశం చేశారు. గంటకు లేదా అరగంటకు ఒకసారి ఒక గ్లాసు మంచినీరు తాగాలని గుర్తు చేశారు. వడదెబ్బ సోకిన బాధితులను వెంటనే నీడ ప్రాంతానికి తరలించి గాలి తగిలే విధంగా చర్యలు చేపట్టాలని, తడి బట్టను ఐస్ వాటర్ లో ముంచి శరీరమంతా తుడవాలన్నారు. ఒకవేళ వ్యక్తి స్పృహ కోల్పోతే ఎటువంటి ద్రావణాన్ని త్రాగించరాదని, వెంటనే 108వాహనంలో ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. వడదెబ్బతో శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వల్ల వివిధ అవయవాలు పాడైపోయే అవకాశం ఉందని అందుబాటులో ఉన్న ఆరోగ్య, అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న ఓఆర్ఎస్ పాకెట్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక లీటర్ నీటిలో ఒక ఓఆర్ఎస్ పాకెట్ కరిగించి అలాంటి ద్రావణాన్ని బాధితులకు తాగించాలని తెలిపారు. లేకుంటే చిటికెడు ఉప్పు చక్కెర కరిగించి ఆ నీటిని వడదెబ్బ బాధితులు సేవించినట్లయితే శరీరం కోల్పోయిన లవణాలు తిరిగి పొంది ప్రాణాపాయం తప్పుతుందని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగరత్న, ఆరోగ్య సహాయకులు ప్రసాదరావు, ఏఎన్ఎం నాగమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై రైతులంతా నామినేషన్లు వేయాలి



**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వాల్మీకి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నూరు స్వామి ఆహ్వానం మేరకు శనివారం రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులైన గౌని ప్రతాపరెడ్డి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. వన్నూరు స్వామి ఆధ్వర్యంలో హీరేహాల్ మండల కేంద్రంలో పలువురు రైతులతో కలిసి వారి సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్న ఫ్యాక్టరీల నుండి వెలువడే దుమ్ము, ధూళి వల్ల ఫ్యాక్టరీల నుండి వెలువడే వ్యర్థాల వల్ల చుట్టుపక్కల వందల ఎకరాలకు వ్యవసాయ భూములు సాగుకు పనికిరాకుండా పోతున్నాయని రైతులు వాపోయారు. అలాగే సిద్దాపురం మరియు హీరేహాళ్ గ్రామ రైతులు కోసం ఒక చెరువు కూడా అవసరం అని గత 15 సంవత్సరాలనుండి పోరాటం చేస్తున్నా ఏ మాత్రం ప్రయోజనం కలగలేదని, నాయకుల హామీలన్ని నీటి మూటలేనని విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాపరెడ్డి మాట్లాడుతూ రైతులంతా సంఘటితమై నామినేషన్ వేయడానికి వస్తే వారి సమస్యలపై పోరాడడం సులభమని, అన్ని సమస్యలపై పోరాడుతామని ప్రతిన బూనారు. అలాగే రాబోవు రాయదుర్గం అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన తెలిపేందుకు రాయదుర్గం రైతుల సమస్యలు తీర్చేందుకు ఎటువంటి శ్రద్ధ చూపని రెండు ప్రధాన రాజకీయ పార్టీలను కదిలించాలనే ఉద్దేశంతో, రాయదుర్గం రైతు రక్షణ వేదిక ప్రతి రైతు ద్వారా నామినేషన్లు వేయించాలనే ఉద్దేశంతో ముందుకెళు తుండగా హిరేహాల్ గ్రామ రైతులు కూడా తాము నామినేషన్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పి ప్రకటించారు. ఒక్క డి హిరేహాల్ మండలంలోనే దాదాపు 100 మందికి పైగా రైతులు ఎన్నికల్లో నామినేషన్ వేసే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా రెండు ప్రధాన రాజకీయ పార్టీల అధ్యక్షులు, రెండు ప్రధాన పార్టీల సీఎం అభ్యర్థులైన వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు నారా చంద్రబాబునాయుడు గానీ రాయదుర్గం రైతుల కోసం ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేయాలని కోరుతున్నాము. లేనిపక్షంలో రాయదుర్గం రైతు రక్షణ వేదిక తరపున వందలాది మంది రైతులు నామినేషన్లు వేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

# బీసీలకు గుర్తింపు తెచ్చింది టిడిపి

**-టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** టిడిపి ప్రభుత్వంలోనే బీసీలకు మంచి గుర్తింపు వచ్చిందని జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జయహో బిసి డిక్లరేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య, తగ్గుపర్తి రాధాకృష్ణ, మండల టిడిపి కన్వీనర్ ప్రసాద్, మాజీ సింగిల్ ప్రెసిడెంట్ వెంకటనాయుడు, మాజీ సర్పంచ్ వన్నూరుస్వామి, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, విరుపాపల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ టీడీపీ పార్టీ బీసీల పార్టీ అంటూ, టిడిపి పార్టీతోనే బీసీలు రాజకీయ ప్రవేశం చేశారన్నారు. ఎన్టీఆర్ టిడిపి పార్టీ ఏర్పడిన తర్వాత బీసీలకు రాజకీయం గురించి తెలియజేశారన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత తన క్యాబినెట్ లోకి బీసీలను మంత్రులుగాను ఎమ్మెల్యేగాను, జడ్పీ చైర్మన్ లగాను, అవకాశం కల్పించారన్నారు. బీసీల కు జగన్మోహన్ రెడ్డి పదవులు ఇచ్చాడే గాని అవి అలంకార ప్రాయంగానే మిగిలాయన్నారు. అందువల్ల బీసీ లంత ఏకమై ఎన్నికల్లో ఉరవకొండ నుండి ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్ ను, అలాగే ముఖ్యమంత్రిగా చంద్రబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం అన్నారు. రాజకీయ అనుభవం లేని వైయస్సార్ నాయకుడైన ప్రణయ్ రెడ్డి నిన్న ఎర్రగుడి గ్రామంలో మాట్లాడుతూ ఉరవకొండను పయ్యావుల కేశవ్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని మాట్లాడడం విడ్డూరంగా ఉందని, 30ఏళ్ల అనుభవం కలిగిన పయ్యావుల కేశవ్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. 2019 సంవత్సరంలో రాష్ట్రమంతా ఫ్యాన్ గాలి విచిన ఉరవకొండలో మాత్రం పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యేగా గెలుపొందారున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పదివేల మందికి డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించారని హంద్రీనీవా పథకం కింద నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించడానికి ఎంతో కృషి చేశారన్నారు. అదేవిధంగా బెలుగుప్ప మండలంలో చెరువులకు నీరు అందించడానికి ఎంతో కృషి చేశారని స్థానికంగా ఉన్న వైఎస్ఆర్ నాయకులు అడ్డుపడి చెరువులకు నీళ్లు రాకుండా చేశారన్నారు. ఉరవకొండ పట్టణాన్ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దారన్నారు. ఉరవకొండ పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని ఆయన హయాంలోనే జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది బిసి కులానికి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల

# రథసారథి సీఎం జగన్

**-ఇంటింటి కార్యక్రమంలో మెట్టు విశ్వనాథరెడ్డి**



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం పరిధిలోని పూలకుంట గ్రామంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు వైసీపీ పార్టీ శ్రేణులతో కలసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన. రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ రెడ్డి వైఎస్సార్సీపీ శ్రేణులు ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరడంతో ప్రజలు తమ అభిమానాన్ని ఊరూరా చాటుకుంటున్నారు. ఇంటింటికి వెళ్లినప్పుడు జగనన్న ప్రభుత్వంలో మేము చాలా లబ్ధి పొందాము. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మేము ఎప్పుడూ లబ్ధి పొందలేదు, తప్పకుండా ఫ్యాను గుర్తుకే ఓటు వేస్తామని, మరొక్కసారి అత్యధిక మెజార్టీతో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని మెట్టు విశ్వనాథ్ రెడ్డి దగ్గర ప్రజలు తెలపడం జరిగింది. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన అర్హులైనప్రతి ఒక్కరికి అందేలా అమలుపరిచిన ఘనత మన నాయకుడికె ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, దక్కుతుందని మెట్టు విశ్వనాథ్ రెడ్డి అన్నారు. తబ్బిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని ప్రతి కుటుంబానికి ఎంత లబ్ధి చేరిందో ఉన్న విషయాలను ఇంటింటికి వివరించారు. అవ్వతాతలను, ప్రజలను ఆప్యాయంగా పలకరించి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ని చేసుకుంటేనే ఇలాంటి గొప్ప పథకాలు అందుతాయని స్థానిక ప్రజలకు మెట్టు విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి మరియు అనంతపురం జిల్లా గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షులు, కాంట్రాక్టర్ క్లాస్ వన్ కొత్తపల్లి సత్యనారాయణ రెడ్డి, బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, తాళ్లకెర వీరభద్ర రెడ్డి, ఎంపీపీ భవాని, వైస్ ఎంపీపీ టి శివ, కోనాపూర్ ఈశ్వర్ రెడ్డి, బేలోడు, రామాజినేయులు, మాజీ జడ్పిటిసి వన్నప్ప, ఎస్ ఎల్ రాష్ట్ర కార్యదర్శి బిజెపి గోవిందు ,రాజు, వన్ను స్వామి, ఎంపీటీసీలు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు మండల సచివాలయం కన్వీనర్, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకే జనం మద్దతు

**-అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం**



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం 75వీరాపురం గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ యువ నాయకుడు మెట్టు విశ్వనాథ రెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మెట్టు విశ్వనాథ్ రెడ్డి మరియు మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంత్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి అందరినీ పలకరిస్తూ, ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. గడప దగ్గరకు సంక్షేమ పాలన అందాలి అంటే మరోసారి ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, చేసుకోవాలని తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలను అందించి అభ్యర్థించారు. ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సైనికుల్లా పనిచేద్దామని. అన్ని వర్గాలకు మేలు చేసిన జగనన్నను రాబోయే ఎన్నికలలో మళ్ళీ గెలిపించాలని స్థానిక ప్రజలను మెట్టు విశ్వనాథ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు అనంతపురం జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు, గౌని లక్ష్మీకాంతరెడ్డి, బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, తాళ్లకెర వీరభద్ర రెడ్డి, ఎస్ఎస్ఎల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు, వైయస్సార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## 44వ డివిజన్లో టిడిపి అభ్యర్థి దగ్గుబాటి సతీమణి శ్రీలక్ష్మి, పెండ్యాల శ్రీలత ప్రచారం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటప్రసాద్ ను గెలిపించాలని దగ్గుపాటి ప్రసాద్ సతీమణి శ్రీలక్ష్మి, జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ.. ప్రజలు ఓటు బటన్ నొక్కి జగన్ ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సంక్షేమం అభివృద్ధి సమపాలలో జరగాలంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ స్థాపనతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజలు కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి..

**– ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కార్మిక వ్యతిరేక బిజేపి తో ప్రత్యక్షంగా జతకట్టిన టిడిపిని పరోక్షంగా మద్దతిస్తున్న వైసీపీ లను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థి జాఫర్ ను గెలిపించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో ఏఐటీయూసీ నగర సమితి సమావేశం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ మతాల,ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని నాశనం చేసిన బిజేపి తో ప్రత్యక్షంగా టిడిపి,పరోక్షంగా వైసిపి పార్టీలు మద్దతిస్తున్న పార్టీలను ఓడించడమే ద్యేయంగా ఉద్యోగ,కార్మికులని సిద్ధం చేయాలన్నారు,10 సం,లల్లో బిజేపి అనేక కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకొచ్చిందన్నారు, కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పోరేట్లకు అనుకూలంగా లేబర్ కోడ్సును తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. దేశంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరంచేసినా,విశాఖ ఉక్కును తెగనమ్మినా టిడిపి,వైసీపీ పార్టీలకు సిగ్గుసెరం లేకుండా బిజెపి కి కొమ్ముకాస్తున్నారన్నారు. నిత్యావసర ధరలు భారీగా పెరిగినా నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు,కనీస వేతనాలు కూడా ఇవ్వడంలేదన్నారు, ప్రభుత్వాలు కాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయక నిరుద్యోగాన్ని మరింతపెంచాయన్నారు, కార్మికులు,ప్రజలు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు.ఈ సమావేశంలో ఏఐటి యూసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,జిల్లా కార్యదర్శి రాజు,నాయకులు వెంకటేష్, నాగేంద్రబాబు, వేణుగోపాల్, శివకృష్ణ, అక్బర్,బాబు,శోభా తదితరులు పాల్గొన్నారు.

## రూ. 7.22 లక్షలు సీజ్ : ఎస్సై

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చీకటిమానిపల్లి చెక్ పోస్ట్ వద్ద బిల్లు లు లేని నగదును 3 వాహనాలలో వస్తున్న 6 మంది వ్యక్తుల నుంచి రూ. 7 లక్షల 22 వేల 800 రూపాయలు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై ధరణి బాబు తెలిపారు. అలాగే మండల పరిధి లోని ఉస్తినిపల్లి గ్రామ శివారులలో పేకాట ఆడుతున్న 6 మంది పట్టుకొని వారి వద్ద నుండి 11,420 రూపా యలు స్వాధీనం చేసుకోవడంతోపాటు వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వైసిపి గెలుపునకు అడ్డుకట్ట వేయండి..

**– అనంత అర్బన్ సిపిఐ జాఫర్కు మద్దతు ఇవ్వండి**
**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అక్రమార్గనా వైసిపి గెలుపుకు ప్రతి ఒక్కరూ తమ ఓటు ద్వారా అడ్డుకట్ట వేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలంటే వైయస్సార్ పార్టీకి తొత్తులుగా ఉన్నటువంటి అధికారులను ఎన్నికల విధుల నుంచి ఎన్నికల అధికారి తప్పించాల్సిన అవసరం ఉందన్నా రు. ఉన్నత స్థానంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వైసీపీకి వంతు పాడుతున్న అధికారిని ఎన్నికల విధుల నుంచి తప్పించాలన్నారు. ఆపిల్ సంస్థ ద్వారా ప్రతిపక్ష పార్టీల ఫోన్లను టాపింగ్ జరుగుతోందన్న విషయం బట్ట బయలు అయిందన్నారు. జిల్లాలో మంచినీటి ఎద్దడి తీర్చడానికి ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన సమస్య పరిష్కరించాల న్నారు. గత ప్రభుత్వాలు అసెంబ్లీలో ఒక్కరికి ఒకరు విమర్శిం చుకోవడమే తప్ప ప్రజల సమస్య పైన చర్చించిన పాపాన పోలేదన్నారు. ఇండియా కూటమి పార్టీల అభ్యర్థులను అసెంబ్లీకి పంపించినప్పుడే ప్రజల సమస్యల పరిష్కారం దొరుకుతుందన్నారు. ఇండియా కూటమి పార్టీలో భాగంగా అనంత అసెంబ్లీ అభ్యర్థిగా సిపిఐ పార్టీ సీ. జాఫర్ ని నిలబెట్టడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి జాఫర్ ని అన్ని వర్గాల ప్రజలు బలపరచాలని కోరారు. సిపిఐ పార్టీ అనంత అర్బన్ అభ్యర్థి సి జాఫర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల క్రిందట ముఖ్యమంత్రిగా భగవద్గీత ఖురాన్, బైబిల్ సాక్షిగా ప్రమాణం చేస్తూ ముఖ్యమంత్రి పదవి చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నటువంటి కాలంలో అవినీతి, అక్రమాలకు పెద్దపీటవేశార న్నారు. అనంతపురం నగర మున్సిపల్ కార్పొరేషన్ లో అండర్ డ్రైనేజీ, రోడ్లు మరమ్మత్తులు చేపడతామన్న అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంతలో ఎక్కడ చూసినా అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు. అనంత అభివృద్ధి జరగాలంటే ఎల్లప్పుడూ సమస్యల పైన పోరాడే సిపిఐ పార్టీకే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ కంకి కొడవలి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి ఎం వేమయ్య, అనంత జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పి. నారాయణస్వామి, చిరుతల మల్లికార్జున, అనంత సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు, సహాయ కార్యదర్శి అలిపిర, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చి లింగమయ్య, టి.నారాయణస్వామి, జి సంతోష్ కుమార్, ఎస్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అనంత లో అరుదైన శస్త్ర చికిత్స

**– కావేటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతం చేసిన వైద్యులు**
**– వివరాలను వెల్లడించిన డాక్టర్ సునీల్, ప్రత్యేక వైద్య నిపుణుడు డాక్టర్ మహేష్ కుమార్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని కావేటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. శస్త్ర చికిత్సకు సంబంధించి వివరాలను ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సునీల్, ప్రత్యేక వైద్య నిపుణుడు డాక్టర్ మహేష్ కుమార్ శనివారం రాత్రి మీడియా సమావేశాన్ని నిర్వహించి వెల్లడించారు. నగర శివారులోని పంచాయితీరాజ్ కాలనీకి చెందిన శైలజ అనే వృద్ధురాలికి మెడపై కణతి ఏర్పడడంతో సర్వైకల్ మైలోపతి విత్ క్వాడ్రి పెరాలసిస్ అనే అరుదైన జబ్బుకు గురైంది. దీంతో వారి కుటుంబ సభ్యులు నగరంలోని వివిధ ప్రాంతాల లో ఉన్న ఆసుపత్రులను సంప్రదిం చారు. పరీక్షించిన వైద్యులు మేజర్ పట్టణాలకు వెళ్లాలని సమాధానం చెప్పారు. దీంతో గత నెలలో నగరంలోని కావేటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. ఆమె పరిస్థితిని నిశితంగా పరిశీలించిన డాక్టర్ మహేష్ కుమార్ ఆమెకు వైద్యం అందించి ఆరోగ్య వంతురాలిగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారం అందిస్తానని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. దీంతో కావేటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉన్న అత్యధిక వైద్య పరికరాలు సిబ్బంది ఇతర వైద్యుల తోడ్పాటుతో శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఆమెను మూడు వారాలపాటు ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచారు. ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్స ను



ముంబాయి పూణ వంటి మహానగరాల కు మాత్రమే పరిమితమైన ఇలాంటి వైద్య సదుపాయాలను అనంతలో ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ముంబాయి పూణే వంటి నగరాలలో ఇలాంటి శస్త్ర చికిత్స కోసం రూ. 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. మెరుగైన వైద్య చికిత్సలను అందించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నామని వారు తెలియజేశారు. తక్కువ ఖర్చుతో శస్త్ర చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. గతంలో కనీసం మాట్లాడడానికి నడవడానికి లేచి నిలబడడానికి కూడా ఆమె శరీరం సహకరించక పోయేది. కానీ ఆమె ప్రస్తుతం వాకర్ సహాయంతో పూర్తిస్థాయిలో నడవగలుగుతుంది. మాట్లాడగ లుగుతుంది. తనకు ఎలాంటి ఇబ్బంది లేదని ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు ఆమె తెలియజేశారు.

## తండ్రి గెలుపునకై కుమారుడు ఇంటింటా ప్రచారం

**– ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి బిఎస్ మక్బుల్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థన**

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిఎస్ మక్బుల్ హమ్మద్ ను ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాల ని ఆయన కుమారుడు అఖిల్ అహ్మద్ ఓటర్లను



అభ్యర్థించారు. శనివారం కదిరి మున్సిపల్ పరిధిలోని 33వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నా మొదటి ఓటు జగన్ అన్న కోసమే అంటూ నినా దించిన యవకులు కలిసి ప్రచారం చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని ఈ పాలనను ఇలాగే కొనసాగిం చడానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, కదిరి ఎమ్మెల్యేగా మక్బుల్ అహ్మద్ ను గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాదాపీర్, వైస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి.రాఘవేంద్ర,రామచంద్ర, ఇర్ఫాన్, ఇస్మాయిల్,ఖాలీద్, నవీన్, షకీల్, అల్తాఫ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రజాకవి యోగివేమన బ్రహ్మోత్సవాలు...

**- మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహణ**

**- ఆలయ పీఠాధిపతుల ఆధ్వర్యంలో పూర్తయిన ఏర్పాట్లు**



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని కటారు పల్లి గ్రామంలో ప్రఖ్యాతిగాంచిన ప్రజాకవి యోగివేమన బ్రహ్మో త్సవాలు నేటి నుండి ప్రారంభమై మంగళవారం వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆలయ పీఠాధిపతులు తెలిపారు. ప్రజల నాలుకపై ఆయన ఆటవెలది నాట్య మాడుతూ ప్రజాకవిగా, యోగిగా, సంఘసం స్కర్తగా జీవితాన్ని సాగించిన యోగి వేమన కొండవీడు రెడ్డి రాజుల వంశంలో గుంటూరు జిల్లాలోని మొగలిచట్లపల్లి గ్రామంలో జన్మిం చినట్లు చరిత్ర చెబు తోంది. యోగివేమన నాలుగవ శతాబ్దంలో దేశ సంచారం సా గిస్తూ... 1450 సంవ త్సరంలో కదిరికి తూర్పున ఉన్న టువంటి కటారుపల్లి గ్రామానికి గుర్రంపై వచ్చి సజీవ సమాధి అయినట్లు చరిత్ర చెబుతోంది. దాదాపు 700 సంవత్సరాల నుండి ప్రతి యేట ఉగా ది పండుగ తరువాత ఆలయ పీఠాధిపతులు ఆధ్వర్యంలో బ్రహ్మోత్స వాలను నిర్వహిస్తు న్నారు. ఆదివారం తెల్ల వారుజామున మహా శక్తిపూజ కుంభం పోయుటతో ప్రారం భమైన బ్రహ్మోత్స వాలు 15వ తేదీ సోమ వారం రాత్రి చాందిని బండ్లు తిప్పుతూ పానకం పంపిణి ద్వారా వేమన భక్తాదులు తమ మొక్కలను తీర్చు కుంటారు. 16వ తేదీ మంగళవారం సాయం త్రం నాలుగు గంటలకు ఉట్ల తిరణాల ప్రారం భమవుతుంది. ఉట్ల తిరణాల అనంతరం పీఠాధిపతులు ఆధ్వ ర్యంలో రాత్రి సమయంలో అగ్ని సేవ కార్యక్రమాన్ని నిర్వహి స్తారు. ఈ బ్రహ్మోత్సవా లకు పుర ప్రజలే కాకుండా తమిళ నాడు, కర్ణాటక రాష్ట్రా ల నుండి అదేవిధంగా మన రాష్ట్రంలో కడప నెల్లూరు జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు బ్రహ్మోత్సవాలలో పాల్గొంటారు. బ్రహ్మో త్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా స్థానిక ఎస్ఐ కృష్ణవేణి తో పాటుగా కదిరి సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బంది బ్రహ్మోత్స వాల బందోబస్తులో పాల్గొంటారు. బ్రహ్మో త్సవాల సందర్భంగా ఆలయ పీఠాధిపతులు ఆలయ పరిసరాలను నూతన హంగులతో తీర్చిదిద్దారు. భక్తులకు యోగ వేమన సేవా సమితి ఆధ్వర్యంలో చిన్నబావి వద్ద అన్నదాన కార్యక్ర మాన్ని ప్రతిఏటా ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వ హిస్తారు. అదేవిధంగా వేమన శిల, ధ్యాన మందిరం, పర్యాట కులకు వసతి,యోగి వేమన సేవా సమితి ఆధ్వర్యంలో పూర్తిస్థా యిలో అభివృద్ధి చేయడం జరిగింది. ప్రపంచ ప్రఖ్యాతిగాం చిన ప్రజాకవి యోగి వేమన ఆలయానికి చేరుకోవడానికి రోడ్డు మార్గం పూర్తిస్థాయి లో దెబ్బతినడంతో ప్రస్తుతం మరమ్మత్తులు జరుగు తున్నాయి. యోగివేమన బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు గతంలో సరిగా రోడ్డు సౌకర్యం లేకపోవడం తో ఇబ్బందులు ఎదుర్కొ నేవారు. ప్రస్తుతం రోడ్డును బాగు చేయడంతో ఆ ఇబ్బందులు తప్పడం జరిగిందని పలువురు పేర్కొంటున్నారు.

# హిందూపురం అభివృద్ధి కోసమే నా పోరాటం

**- హిందూపురం జిల్లాగా ప్రకటించండి - ఇక్కడి నుండే జగన్ పోటీ చేయాలి**

**- స్పందించకపోతే వైయస్సార్ విగ్రహం ముందు నిరాహార దీక్ష చేపడుతాం**

**- వైయస్సార్ పార్టీ బి బ్లాక్ కన్వీనర్ బెల్లం నరేష్**

**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం మున్సిపల్ పరిధిలోని మోడల్ కాలనీ వద్ద శ్రీనివాస వాటర్ ప్లాంట్ నందు శనివారం నాడు వైయస్సార్ సిపి హిందూపురం పట్టణ బి బ్లాక్ కన్వీనర్ బెల్లం నరేష్ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. మొదట అక్కడకు విచ్చేసిన ప్రజలుతో కలిసి హిందూపురం నియోజకవర్గంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని నినాదంతో లక్ష సంతకాల సేకరణను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి దేంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గడిచినా ఐదు సంవత్సరాల పాలనలో కుల మతాలకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ఒక్క బటన్ నొక్కడం ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లోకి వేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి ఏదైనా సంక్షేమ పథకం లబ్ధి పొంది ఉంటే మాత్రమే ఓటు వేయండి అని మా నాయకుడు పేర్కొన్నాడన్నారు. అయితే హిందూపురం నియోజకవర్గ రాష్ట్రంలోనే ఒక గుర్తింపు కలిగి ఉందని. అభివృద్ధికి మాత్రం నోచుకోలేక వెనుకబడి ఉందని దీనికి ఇక్కడున్న స్థానిక పాలకపక్షం, ప్రతిపక్ష నాయకుల నిర్లక్ష్యం కారణంగా హిందూపురం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని పట్టణ ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు., ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి మెడికల్ కళాశాల, జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్ణయించడం జరిగిందన్నారు.



అయితే స్థానిక వైసిపి పాలకుల అలసత్వం, ప్రతిపక్ష పార్టీ నాయకుల అశ్రద్ధ కారణంగా రెండును చేజారి పోవడం జరిగిందన్నారు. దీంతో జరగబోవు ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి హిందూపురం నుండి పోటీ చేయాలని కోరుతూ హిందూపురం పట్టణంలో చేపట్టిన లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా సాగుతుందన్నారు. పట్టణంలో ఆయా ప్రాంతాల్లో స్వచ్ఛందంగా సంతకాలు చేసి వాటి ప్రతులను బి బ్లాక్ కన్వీనర్ నరేష్ కు అందజేస్తున్నారు, గత వారం రోజులుగా నిర్వహిస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమం అన్ని ప్రాంతాలలో ఊపందుకుంది హిందూపురం ప్రాంత అభివృద్ధి కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జగన్ హిందూపురం నుండి పోటీ చేయాలని విన్నవించుకోవడం జరిగిందన్నారు. అన్ని వర్గాల వారికి అభివృద్ధి పరుపరుస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి హిందూపురం నుండి పోటీ చేస్తే అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని తద్వారా హిందూపురం ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని ఈ విషయం నియోజవర్గ ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారన్నారు, ఇందులోతమ స్వార్ధ ప్రయోజనాలు ఏమాత్రం లేవని హిందూపురం ప్రాంత అభివృద్ధి కోసం ప్రజల విన్నపాన్ని సంతకాల రూపేనా సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు, జగన్ కోసం గతంలో అనేక పోరాటాలు చేశామని ప్రస్తుతం ఇక్కడ నుండే జగన్ పోటీ చేయాలని ప్రజల కోరిక మేరకు సంతకాల ఉద్యమం చేపడుతున్నప్పటికీ ఇంతవరకు ఎలాంటి స్పందన లేదన్నారు, ఏదేమైనప్పటికీ హిందూపురం నుండి జగన్మోహన్ రెడ్డి పోటీ చేయాలి లేనియెడల హిందూపురం అభివృద్ధిపై ఖచ్చితమైన మాట ఇస్తే అందరూ ఐకమత్యంగా కలిసిమెలిసి హిందూపూర్ నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరవేయడం ఖాయమని పేర్కొన్నారు, లేనియెడల హిందూపురం పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద సోమవారం రిలే నిరాహార దీక్ష పడతానని ఆయన హెచ్చరించారు.